నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం 30, మార్చి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

## శ్రీనివాస గిరి కళ్యాణానికి పసుపు కొట్టి తలంబ్రాలు కలిపిన మహిళా భక్తులు



2 లో..

# అభినందనీయం

## జెవిఆర్ ట్రస్ట్ సేవలు

- కోయగుంపు గ్రామాల్లో వసతి
- సౌకర్యాల కల్పనా సుమారు యాభై గ్రామాల గిరిజన
- రైతులకు ఆరాధ్యుడు పదిహేను సవంత్సరాలుగా
- సేవలందిస్తున్న జెవిఆర్ ట్రస్ట్ కష్టం వచ్చిందంటే వెంటనే చేయూతనందిస్తాడు
- అతడే స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు తనయుడు ప్రసాద్ బాబు



2 లో..





భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ )- మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ జలగం వెంగళరావు పేరుతో జలగం వెంగళరావ్ చారిటబుల్ ట్రస్ట్( జెవిఆర్ ట్రస్ట్ ) జలగం మాజీ మంత్రివర్యులు జలగం ప్రసాద్ రావు (బాబు ) భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట నియోజకవర్గంలోని సుమారు యాభై గ్రామాల్లో నివసిస్తున్న కోయ ప్రజలకు ఎనలేని సేవలను అందిస్తున్నారు .ప్రతిఫలం ఆశించకుండా ప్రసాద్ బాబు చేసే సేవాకార్యక్రమాలకు ఉన్నతాధికారులు ,ప్రజాప్రతినిధులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు .

## భద్రాచల రామయ్యను దర్శించుకున్న దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ శైలజ



3 లో..

## విశ్వమానవాలికి శాంతి మార్గం చూపిన యేసుక్రీస్తు



2 లో..

## నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలపై చీటింగ్ కేసులు నమోదు

-డిఎస్పీ రెహమాన్



2 లో..

# ఇటుక బట్టీలకు బూడిదవుతోన్న కలప

-నీడనిచ్చే చెట్లు నేలకొరుగుతోన్న దౌర్భాగ్యం

-18 వృక్షాలను దోచుకెళ్లిన దుండగులు...?

-రూ.5కోట్ల నుంచి రూ.10కోట్ల ఖజానాకు గండి..?

-నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోన్న అధికారులు

2 లో..



# అభినందనీయం












ఆయా గ్రామాల్లో పంట పొలాలకి నీరు లేక రైతులు ఇబ్బందిపడుతున్నారని జలగం ప్రసాద్ రావు వెంటనే స్పందించి బోర్ పాయింట్లను దానికి కావలసిన కరెంటును ఏర్పాటు చేసి 200 ఎకరాలకు నీరందేలా చేశారు .చెక్ డామ్‌ల ద్వారా మరో 150 ఎకరాలకు నీరందేలా పనులను పూర్తి చేశారు.అడవుల్లో బ్రతికే పేద గిరిజన రైతులకు జేవీఆర్ ట్రస్ట్ ద్వారా తమ సహాయాన్ని అందించి మన్ననలను అందుకున్నారు .బాబు వచ్చాడంటే తమకోసమే వచ్చాడని సుమారు 50 కోయ గుంపు గ్రామాల్లో సంతోషపడని కుటుంబం లేదు .కాలానికి అనుగుణంగా వారికి కావాల్సిన నిత్యావసర వస్తువులు ,దుప్పట్లు అనేక సామాగ్రిని గత పదిహేను సవంచారాలుగా వీరికి ఎప్పటికప్పుడు తమ సేవలను అందిస్తూనే ఉన్నారు .బ్రతకటానికి ఎలాంటి ఆధారం లేని అమాయకులైన గిరిజన కుటుంబాల్లో వ్యవసాయం చేసుకుని జీవించేలా ఉపాధిని కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని పలువురు మేధావులు ప్రశంసిస్తుంటారు.

**-అనుచరుల అరాచకం**

ప్రసాదు బాబు పేద గిరిజన రైతులకు మంచి చేయాలనే సంకల్పంతో జెవిఆర్ ట్రస్ట్ ద్వారా సేవలందిస్తున్నారు.కానీ తమ అనుచరగణం బాబు కు తెలియకుండా గిరిజన రైతులను పలు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి .ఏ గిరిజన రైతులకు ఉపాధిని కల్పించారో అదే రైతులను అనుచరులు భయభ్రాంతులకు గురిచేసి దౌర్జన్యం చేస్తూ వారివద్ద నుండి బలవంతంగా వందల ఎకరాలను 20 నుండి 30 సవంత్సరాలు కౌలుకు తీసుకున్నట్లు వ్రాయించుకున్నారని కోయ గిరిజన రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది .నాయకుడికి అనుచరులుగా ఉంటూ ఎంత పాపానికి వడిగడుతున్నారని గ్రామాల్లోని ప్రజలు మాట్లాడుతున్నారు .తమ స్వంత గిరిజన రైతు పంట పొలాల్లో వారినే వ్యవసాయ కూలీలుగా మార్చిన ఘనత ఈ పెత్తందారులకు చెల్లింది .తమ వెనుక జరుగుతున్నా అనుచరుల అరాచకాలను ఆపేలా మాజీ మంత్రి జలగం ప్రసాదరావ్ తగిన చర్యలు తీసుకుని గిరిజన రైతులకు న్యాయం చేయాలనీ పలువురు కోరుతున్నారు .

## శ్రీనివాస గిరి కళ్యాణానికి పసుపు కొట్టి తలంబ్రాలు కలిపిన మహిళా భక్తులు



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – పట్టణపరిదిలోని శ్రీనివాసగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం (గుట్ట) శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం ఏప్రియల్ 03 నుండి ఏప్రియల్ 06వ తేది వరకు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏప్రియల్ 04 న జరుగు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవంలో భాగంగా మంగళ వాయిద్యాలతో మామిడి తోర్నాపాకు సాక్షిగా ఆలయ ప్రధాన అర్చకులు తోలేటి నగేష్ శర్మ, అర్చకులు ఫణిరాజచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రాలతో పూజలు నిర్వహించి సంప్రదాయ బద్దంగా పాల్వంచ పట్టణంలోని సుమారు 800 నుండి 1000 మంది ముత్తైదువులతో పసుపుకొట్టి స్వామివారి కళ్యాణ తలంబ్రాలు కలిపారు. అదే విధముగా స్వామి కళ్యాణ విశేషాన్ని తెలుపు వీడియో టీజర్‌ను సబ్బెళ్ళ గోవిందరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భక్తసమాజ మండలి అధ్యక్షులు ఆరుట్ల లక్ష్మణా చార్యులు, ప్రధాన కార్యదర్శి ధర్మపురి రాము, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి రామకృష్ణ గౌరవ అధ్యక్షులు పసుమర్తి వెంకటేశ్వరరావు, కోశాధికారి తాటికొండ శ్రీలత, ఉపాధ్యక్షులు పిట్టా లక్ష్మిరెడ్డి, సలహా మండలి సభ్యులు బండి వెంకటేశ్వరు, కంతాల వెంకటేశ్వరరావు, సంక్రాంతి రవి, వేమూరి వేంకటేశ్వరరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, మిట్టపల్లి నర్సింహారావు, సిలుమోజు సురేంద్రచారి, కిలరు పురుషోత్తం, ప్రచార కార్యదర్శి జిన్నె రమేష్, సేవాదళ్ ఆర్గనైజర్ బండి రాంజీ అంబేద్కర్, కార్యదర్శులు గడ్డం వెంకట సుబ్బయ్య, గడ్డం వెంకటనారాయణ, చనుమోలు శ్రీనివాసరావు, భక్త సమాజ మండలి కార్యవర్గ సభ్యులు, మహిళా కమిటి సభ్యులు, సేవాదళ్ సభ్యులు, పాల్వంచ పట్టణ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలపై చీటింగ్ కేసులు నమోదు

### -డిఎస్పీ రెహమాన్

కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్) – జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలను సీజ్ చేసి అట్టి వాహనదారులపై చీటింగ్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఒక ప్రకటనను విడుదల చేశారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం వన్టౌన్,టూటౌన్ , ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.ఇందులో భాగంగా కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన ఇద్దరిపై, కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడిన ముగ్గురిపై చీటింగ్ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.దొంగతనాలు,చైన్ స్నాచింగ్ లకు పాల్పడే నేరస్తులు నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను ఉపయోగిస్తున్నారని,అట్టి నేరాల నియంత్రణ,చేధన కొరకు ఈ విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు.కొత్తగూడెం పట్టణ పరిసర ప్రాంతాలలో నెంబర్ ప్లేట్లు లేకుండా,నెంబర్ ప్లేట్లు టాంపర్ చేసి గానీ ఎవరైనా పట్టుబడితే వారిపై చీటింగ్ కేసులను నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.నేరాల నియంత్రణకు పోలీసు వారు చేపడుతున్న చర్యలకు ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం వన్టౌన్ సిఐ కరుణాకర్,3టౌన్ సీఐ శివప్రసాద్,ట్రాఫిక్ ఎస్సైలు నరేష్, మదార్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఇటుక బట్టీలకు బూడిదవుతోన్న కలప









అశ్వాపురం, సూర్య(మేజర్‌న్యూస్)– రోడ్ల వెంబడి పచ్చటి చెట్లను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేసి సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో భారీ మొత్తంలో సొమ్మును వెచ్చించి రోడ్లకు ఇరువైపులా చెట్లను నాటారు. అయితే నేడు వాటిని కొందరు వ్యక్తులు నరికి ఎండిన తర్వాత సొమ్ము చేసుకుంటున్నారు. వేసవికాలంలో ప్రయాణీలకులకు నీడనిచ్చే చెట్లను నరికి వేయడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలో తుమ్మల చెరువు కుందారం కాల్వ ప్రధాన రహదారికి ఇరువైపులా గల బుర్ర తంగేడు, సింధుగు, నెమలి నారా పలు రకాల వృక్షాలను దుండగులు యంత్రాలను ఉపయోగించి సుమారు 18 చెట్లను రాత్రి వేళల్లో కటింగ్ చేసి సమీపంలో ఉన్నటువంటి ఇటుక బట్టీలకు తరలించినట్లు సమాచారం. నీడనిచ్చే చెట్లను నరికి వేస్తున్నారు ఇటుక బట్టీ వ్యాపారస్తులు. ఇలా సుమారు ఐదు నుంచి పది కోట్ల రూపాయల వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. దీంతో రైతులు తమకు నీడనిచ్చే చెట్లు నరికి వేతకు గురవుతున్నాయని లబోదిబోమంటున్నారు. తుమ్మల చెరువు ఆయకట్టు కింద కుందారం కాల్వ సమీపంలో ఉన్నటువంటి పంట పొలాలకు వెళ్లే రహదారికి ఇరువైపు ఉన్న చెట్లు గత కొన్నేళ్లుగా నాటిన మొక్కలు నేటి వృక్షాలుగా ఎంతో మందికి నీడనిస్తున్నాయని, సమీపంలో ఉన్నటువంటి రైతులు సేద తీర్చుకునే వారమని, అలాంటి వృక్షాలను యంత్రాలను ఉపయోగించిన సంబంధిత వారిపై తగిన చర్య తీసుకోవాలని స్థానిక రైతులు వాపోతున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా తుమ్మల చెరువులో అతిపెద్ద వ్యాపారం కొనసాగిస్తున్నారు. తుమ్మల చెరువు పంచాయతీ పరిధిలో ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఏటా లక్షల రూపాయల విలువైన ప్రభుత్వ సంపదను అక్రమంగా దోచుకుని, ఇటుకల తయారీకి కాల్చిన తుమ్మల చెరువు మట్టిని, దానికి కావాల్సిన ముడి సరుకు, అక్రమ బొగ్గు, కలప, ఉపయోగించి సుమారు ఐదు నుంచి పది కోట్ల రూపాయల వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. దానితోపాటు నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ వైర్లను ఉపయోగిస్తూ వలస గిరిజనులతో ఈ బట్టీల తయారీలకు వారి శ్రమను దోచుకుంటూ కోట్ల రూపాయలను అక్రమ సంపాదన ఆర్జిస్తున్నారు.ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ వ్యాపారాలపై అధికారులు దృష్టిసాదించాలి. తుమ్మల చెరువు గ్రామపంచాయతీలో ఇటుకల తయారీ నిర్వహిస్తున్న సదరుగుత్తేదారులకు ఏజెన్సీ ప్రాంతంలో ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వం నిబంధనలో ఉల్లంఘించి అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్న కోట్ల రూపాయలు దండుకుంటున్న ఈ విషయంపై రెవెన్యూ, పోలీస్, విద్యుత్ శాఖ, ఇరిగేషన్, అటవీశాఖ, కార్మిక శాఖ, ఐటీడీఏ ఉన్నతాధికారులు పర్యవేక్షించే ప్రభుత్వానికి గండి కొడుతూ ఏజెన్సీలో గిరినేతరులు, అక్రమ వ్యాపారాలకు గండిపెట్టాలి అంటే అధికారుల దృష్టిసాదించాలని స్థానికులు తెలియజేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చెట్లను నరికి వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## విశ్వమానవాలికి శాంతి మార్గం చూపిన యేసుక్రీస్తు

**– విద్వేషాలు లేని సమాజ స్థాపనకు కృషి చేయాలి**

**– సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్ పాషా**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – విశ్వమానవాలికి శాంతి మార్గం చూపిన యేసుక్రీస్తు ప్రపంచానికే ఆదర్శమని, అయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్ పాషా కోరారు. శుక్రవారాన్ని పురస్కరించుకొని పట్టణ, పరిసర మండలాల్లోని చర్చిలను సందర్శించి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ విద్వేషాలు లేని సమాజ స్థాపనకు క్రైస్తవ మిషనరీలు, అనేక స్వచ్చంద సంస్థలు కృషిచేస్తున్నాయని వీరికి ప్రతిఒక్కరు సహకారం అందించాలని కోరారు. ప్రజలకోసం తన ప్రాణాలు అర్పించిన సందర్బంగా జరుపుకునే శుభశుక్రవారం దినాన్ని క్రైస్తవ కుటుంబాలు ఘనంగా జరుపుకోవాలని, నేలపై రోజులపాటు సమాజహితంకోసం, యేసుక్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ క్రైస్తవ సోదరులు ఉపవాసాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వి పూర్ణచందర్ రావు, పరమేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు...

**- రాజకీయమంటే అధికారం అనుభవించడం కాదు...**
**- రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు....**



చర్ల, సూర్య (మేజర్‌న్యూస్) – తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్త లు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయం వద్ద కొత్తపెల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో టిడిపి జెండాను ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి, పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు రైతు క్లబ్ చైర్మన్ కొత్తపెల్లి ఆంజనేయులు మాట్లాడుతూ సమాజమే దేవాల యం, ప్రజలే దేవుళ్ళు, తెలుగు జాతి ఆత్మగౌరవం నినాదం తో తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ స్థాపించారన్నారు. ఉమ్మడి ఆంధ్రపదేశ్ ప్రజలకు సుస్థిర పరిపాలన పరిచయం చేసిన ఘనత ఎన్టీఆర్ దేనని ఆయన అన్నారు. దేశంలోనే మొట్టమొదటిగా పరిపాలన సౌలభ్యం కోసం పరిపాలన వికేంద్రీకరణ చేపట్టిన మహానుభావుడు ఎన్టీఆర్, గ్రామపంచాయితీల ఏర్పాటుతో పాటుగా, ప్రతిఒక్కరికి ఆకలి తీర్చే విధంగా రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలతో తెలుగుదేశం బీదవాడి పార్టీగా అవతరించిందని కొత్తపెల్లి ఆంజనేయులు తెలిపారు. కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్, జ్యోతిబాపూలే వంటి మహాశయుల స్ఫూర్తిగా 1982లో ఇదే రోజున తెలుగుదేశం పార్టీని నందమూరి తారక రామారావు ప్రకటించారు. రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని, ప్రజలకు సేవ చేయడం అంటూ దేశ రాజకీయాలకు సంక్షేమ పాలన నేర్పారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లాలి అంటూ.. ఇటు పార్టీలోనూ, అటు పాలనలోనూ పదవులు ఇచ్చారు. ఆనాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి లక్ష్యంగా తెలుగు ప్రజల సేవలో నిమగ్నమైంది. తెలుగుదేశం ఇక ముందు కూడా ఇదే అంకితభావంతో పనిచేస్తూందని తెలిపారు. అనంతరం చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సాయి వర్ధన్ కు టిడిపి నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులతో కలిసి... చర్ల ప్రభుత్వ వైద్యశాలలోని సుమారు 100 మంది ఇన్ పేషెంట్స్, ఔట్ పేషెంట్స్‌కు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ నీలి ప్రకాష్, యడారి సత్యనారాయణ, నల్లూరి మురళి, రేగళ్ల సుధాకర్, గుంటుపల్లి చినబాబు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచల రామయ్యను దర్శించుకున్న దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ శైలజ





భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ అయ్యర్, కమిషనర్ హనుమంతరావు భద్రాచలం పర్యటనకు విచ్చేశారు. శుక్రవారం భద్రాచలం పర్యటనకు వచ్చిన దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు కమిషనర్ గారికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రతిక్ జైన్, దేవస్థానం ఈవో రమాదేవి భద్రాచలంలోని బ్రిడ్జి పాయింట్ వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఈవో రమాదేవి, అర్చక స్వాములు సీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చిన వీరికి ఘన స్వాగతం పలికారు. ముందుగా బలపీఠం వద్ద, గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీ తాయారమ్మ వారిని శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు అనంతరం అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలియజేసి పట్టు వస్త్రాలు మరియు తీర్థప్రసాదాలు అందించారు. అంతకుముందు బ్రిడ్జి పాయింట్ పక్కన భక్తుల సౌకర్యార్థం నిర్మాణం చేపట్టే టూరిజంకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించి భక్తులకు సరిపడేలా వసతి సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించే విధంగా నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం జరిగే మిథిలా స్టేడియంను సందర్శించారు. స్వామివారి కళ్యాణం తిలకించే విఐపి లకు భక్తులకు కలగజేసే ఏర్పాట్ల గురించి దేవస్థానం ఈవో రమాదేవిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం దేవస్థానంలోని లడ్డూల తయారీ కేంద్రం మరియు దేవస్థానం ప్రాంగణంలోని పరిసరాలను పరిశీలించి భక్తులకు అనుకూలంగా దర్శనం చేసుకునేలా రోప్, మ్యాటును ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సులోచన, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## అగ్నిప్రమాదాలను అరికట్టడంలో టీఎస్ఎఫ్డీసి విఫలం

**- ఆదివాసీ జీవన విధానం**
**- ప్లాంటేషన్ లలో నీళ్ళ టాంకర్లు ఏర్పాటు చేయాలి**



ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అటవీ అభివృద్ధి సంస్థ ఆదీనంలో ఉన్న సుమారు 62 వేల ఎకరాల ప్లాంటేషన్లలో ప్రతి యాడాది వేసవిలో సంభవిస్తున్న అగ్ని ప్రమాదాల నివారణలో ఆ సంస్థ పూర్తిగా విఫలం అయిందని. ఆదివాసీ జీవన విధానం ఆరోపించింది. శు క్రవారం కొత్తగూడెం జిల్లా కేంద్రం లో ఆ సంస్థ డివిజన్ మేనేజర్ (డీఎం) చంద్ర మోహన్ కు వినతి పత్రం సమర్పించారు. సామాజిక కార్యకర్త, జర్నలిస్టు పి. క్రాంతి అనేక విషయాలను వారి దృష్టికి తీసుకు వెళ్ళారు. కర్రను సేకరించిన తరువాత వాటిని తగలబెట్టడం జరుగుతుంది. ఎవరైనా కావాలని వీటికి నిప్పంటిస్తున్నారా..? లేక ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కనుక మీ సంస్థనే వాటిని తగలబెట్టిస్తున్నదా అనే అనుమానం ప్రజల్లో ఉందని అన్నారు. టీ ఎస్ ఎఫ్ డీసీ కి ఆదాయం వచ్చే పనులపై ఉన్న శ్రద్ధ పర్యావరణం, జీవ వైవిద్యం పట్ల ఉండటం లేదని అవేదన వ్యక్తం చేశారు. 48 సంవత్సరాలుగా అటవీ భూములు కారుచౌకగా లీజుకు తీసుకొని వ్యాపారం చేస్తున్న ఈ సంస్థ పంటతరువాత తగలబడుతున్న ప్లాంటేషన్ల నిర్వాహన కోసం ఇప్పటి వరకు ఏమి చర్యలు తీసుకున్నారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. మంటల మూలంగా వచ్చే పొగ ఆ ప్రాంతంలో కాలుష్యానికి కారణం అవుతుందని, ఆ ప్లాంటేషన్లలో నేలపై గూడ్లు చేసుకొని గుడ్లు పెట్టే పక్షుల సంతతి అంతరించి పోతుందని, నేల కలుగుల్లో ఉన్న చీమలు, పాములు, ఎలుకలు, అడవిలో ఉంటే ఉడతల సంతతి పూర్తిగా ఆ మంటల్లో తగలబడి పోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. భూమిలో ఉండే సహజ సిద్ధమైన పురుగులు, వానపాములు అగ్నికి ఆహుతై జీవవైవిద్యం దెబ్బతింటుందని గుర్తుచేశారు. మొక్కలు నాటేందుకు, చెట్లను నరికేందుకు, దుక్కులు దున్నేందుకు టెండర్లు పిలిచే మీకు అగ్నిప్రమాదాల నివారణ కోసం కూడా టెండర్లు పిలిచి పర్యావరణ హితానికి దోహదపడాలన్న హితం లేకపోవడం బాధాకరం అన్నారు. దీన్ని బట్టి కేవలం ఆదాయం పై ఉన్న శ్రద్ధ సమాజ హితంపై లేదన్నది అక్షరాల నిజమన్నారు. ఇప్పటికైనా స్పందించి తక్షణమే అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో సోయం చిన్నారి, మాడవి రాము, తాటి రవి పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ముస్లిం సోదరులు...



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో జమియా మజీద్ ఎదురుగా శుక్రవారం చలివేంద్రాన్ని ముస్లిం సోదరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ వేసవికాలం దృశ్య రహదారిపై వెళ్లే వారికి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించామని ,పవిత్రమైన రంజాన్ మాసంలో ప్రారంభించినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ సదర్ మహబూబ్ అలీ, రియాజ్, బాలు, రహీమత్, హుస్సేన్, ఫరీద్, నాగుల్ మీరా, అజిత్, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా వంశీకృష్ణ



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఉపాధ్యక్షుడిగా వంశీకృష్ణను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాదులోని గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశీస్సులతో రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ తనపై ఎంతో నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతను త్రికరణ శుద్ధితో పార్టీ ఆదేశాలను పాటిస్తూ, పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో పాలుపంచుకొని పార్టీ పురోభివృద్ధికి, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకు చేరే విధంగా కృషి చేస్తానని , రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు జితేందర్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, రాష్ట్ర మంత్రివర్గానికి, రేణుకచౌదరికి, జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి, తుమ్మల నాగేశ్వరరావుకు, జిల్లా అధ్యక్షుడు పోడెం వీరయ్యకు, ఎమ్మెల్యే కోరం కనకయ్యకు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు, తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ సెక్రటరీ కోదుమూరి దయాకర్‌రావుకు, జిల్లా అధ్యక్షుడు కేశబోయిన నరసింహారావుకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కోదుమూరి కోటేశ్వరరావు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. వీరి నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆర్యవైశ్య ప్రముఖులు, సభ్యులు వాసవి క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు..

**- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు..**

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండల వ్యాప్తంగా ఉన్నపలు చర్చిలలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు చర్చిలలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గుడ్‌ఫ్రైడే ప్రాముఖ్యతను పాస్టర్లు వివరించారు. గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని చర్చిలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి గీతాలను ఆలపించారు.



# సెంటర్ లైటింగ్ పనులకు అడ్డు పడుతున్న మంత్రి పోంగులేటి వర్గియులు

-ఆర్ అండ్ బి నిబంధనలను తుంగలో
-భవన నిర్మాణాలు నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి
- చిరు వ్యాపారుల పొట్ట కొట్టడం కమ్యూనిస్టుల నైజం కాదు
-సిపిఐ యం ఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు



ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు లలో కమ్యూనిస్టులను విమర్శించే స్థాయి మంత్రి శ్రీనివాస్ రెడ్డి అనుచరులకు లేదని సిపిఐ యం ఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు నూపా భాస్కర్, సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరాటి రమేష్ అన్నారు. శుక్రవారం ములకలపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పూటకో పార్టీ రోజుకో పార్టీ కండువా కప్పుకునే వాళ్ళు కమ్యూనిస్టు లను విమర్శించడమంటే దెయ్యాల వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. సొంత స్థలాలు వదిలి ఆర్ అండ్ బి నిబంధనలను తుంగలోతొక్కి భవనాలు నిర్మిస్తూ స్వార్థ ప్రయోజనాల కోసం అభివృద్ధికి అడ్డుపడుతన్న వారెవరో మండల ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ములకలపల్లి మండలంలో అనేక భూ పోరాటాలు నిర్వహించి వేల ఎకరాల భూమిని పేదలకు పంచడంలో కమ్యూనిస్టు పార్టీల చరిత్ర ఘనమైనదని పేదల కు ఇళ్ల స్థలాలు సాధనలో కమ్యూనిస్టుల పోరాటాలు ఉన్నాయన్నారు. ఈ పోరాటంలో అనేక కమ్యూనిస్టు నాయకులపై కేసులు, జైలు జీవితాలు, నిర్బంధాలు ఎదుర్కోవడంలో తమ జీవితాలను ప్రజల కోసం త్యాగం చేసినటువంటి నాయకులు కమ్యూనిస్టు పార్టీలలో ఉన్నారని ఈ చరిత్ర తెలియని కొంతమంది కళ్ళులేని కబోదులు అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. రోడ్డు విస్తరణలో భూమి కోల్పోయే నిజమైన చిరు వ్యాపారులు చాలా తక్కువ మంది ఉన్నారని ఈ విషయంపై బహిరంగ చర్చకు సైతం తాము సిద్ధమని సవాలు విసిరారు. పేదలు ఎవరో చిరు వ్యాపారులు ఎవరో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో విచారణకు సిద్ధమా అని సూటిగా సవాలు విసిరారు. ఈ సమావేశంలో నాయకులు వూకంటి రవికుమార్, నిమ్మల మధు, అనుమెల సాయి, గడ్డం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టిఐ చట్టం స్ఫూర్తికి తూట్లు పొడుస్తోన్న సింగరేణి అధికారుల వైఖరి

– లిఖితపూర్వక సమాచారం అడిగితే నిర్లక్ష్యం
– ఏరియా జిఎం రామచందర్‌కి ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త కర్నే బాబురావు




కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సమాచార హక్కు చట్టానికి మణుగూరు ఏరియా సింగరేణి అధికారులు తూట్లు పొడుస్తున్నారని ప్రజలకు ఉపయోగపడాల్సిన సమాచార హక్కు చట్టం ఆంక్షల చట్రంలో ఇరుక్కుని పోతోందని సామాజిక కార్యకర్త కర్నే బాబురావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఏరియా జిఎం దుర్గం రామచంద్రకి లిఖిత పూర్వక ఫిర్యాదు చేసినట్లు బాబురావు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయనకు ప్రకటన విడుదల చేశారు సింగరేణి అధికారులకు సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ఫిబ్రవరి 2 2024 సెక్షన్ 6(1) ప్రకారం దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి సెక్యూరిటీ విభాగానికి అనుబంధంగా పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ మురళీ మాన్ పవర్ ఏజెన్సీ కొత్త టెండర్లు నియమకం పట్ల ఖాళీల భర్తీకి చేపట్టిన చర్యలకు సంబంధించి లిఖిత పూర్వక సమాచారం కొరకు వివరాల కోసం దరఖాస్తు చేసిన తేదీ నుండి 30 రోజుల కాలవ్యవధిలో దరఖాస్తుదారునికి పూర్తి సమాచారాన్ని ఇవ్వవలసిన బాధ్యత సంబంధిత పౌర సమాచార అధికారికి ఉంటుంది. కానీ పౌర సమాచార అధికారి అయిన ఏరియా అధికార ప్రతినిధి కోరిన సమాచారాన్ని అందజేస్తే సదరు కాంట్రాక్టర్ చేసిన అవినీతి బాగోతం ఎక్కడ భట్టబయలు అవుతుందో నని ఉద్దేశపూర్వకంగానే సమాచారాన్ని ఇవ్వకుండా తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని ఇవ్వడంతో మణుగూరు ఏరియా జిఎం కార్యాలయంలోని పౌర సమాచార అధికారి, ఆయన వద్ద పనిచేసే ఏరియాలో చక్కని పారిశ్రామిక సంబంధాలను కొనసాగించాల్సిన మరో అధికారి చేస్తున్న జాప్యం ఏరియాలో లక్షల్లో సెక్యూరిటీ పోస్టులు అమ్ముకుంటున్న సెక్యూరిటీ కాంట్రాక్టర్ చేస్తున్న అవినీతి భాగోతం బట్టబయలు అవుతుందని ఉద్దేశపూర్వకంగా సమాచారాన్ని ఇవ్వడం లేదని తెలుస్తోందన్నారు. సమాచార హక్కుల చట్టం దరఖాస్తులను పరిశీలించి చట్టప్రకారం ఇవ్వవలసిన సమాచారాన్ని ఇవ్వకుండా ఆర్‌టిఐ విభాగంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ పిఐఓ తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వాస్తవ పరిస్థితులపై విచారణ జరిపించి సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారుల పట్ల చిన్నచూపుతో కోరిన సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టాలని సింగారం గెస్ట్ హౌస్ అడ్డాగా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ ల పోస్టులు అమ్ముకుంటున్న సదరు కాంట్రాక్టర్‌పై సింగరేణి విజిలెన్స్ విభాగం అధికారులు దృష్టి పెట్టాలని మణుగూరు ఏరియా నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకొని లక్షలు పోగు చేసుకుంటున్నా సదరు మురళి మ్యాన్ పవర్ ఏజెన్సీపై చర్యలు చేపట్టాలని ఈ అవినీతిపై ఏరియా కార్మిక సంఘాల నాయకులు కూడా స్పందించాలని కోరారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు





టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఆయన శిలువపై ప్రాణాలు అర్పించారని ఆర్.సి.యం చర్చ్ ఫాదర్ తుంపాటి ఆగస్టిన్ పేర్కొన్నారు. శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు సిలువను ఊరేగింపుగా ముత్యాలంపాడు క్రాస్ రోడ్ నుంచి సులానగర్ గ్రామము అంతటమోస్తూ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఫాదర్ తుంపాటి ఆగస్టిన్ మాట్లాడారు. ఏసుప్రభువు చెప్పినట్టుగా మనకు మనం తగ్గించుకుంటామో వారి జీవితాలు బాగుపడతాయన్నారు. మానవాళి పాప పరిహారార్థమై ఏసుప్రభు సిలువ మీద మరణించారనీ, సిలువ మీద మరణించే సమయంలో ఏడు మాటలు పలికారన్నారు. అనంతరం 45 రోజులు ఉపవాసం ఉన్న క్రైస్తవ భక్తుల దీక్షను విరవింప చేశారు. ఈ కార్యక్రమంలో కోయగూడెం, ముత్యాలంపాడు, ముత్యాలంపాడు క్రాస్ రోడ్, సులానగర్ గ్రామాల క్రైస్తవ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత

టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గుగులోత్ సజాన్ కుటుంబానికి దశ దిన కర్మ లకు కోరం కనకయ్య యూత్ నాయకుడు దారవత్ లక్ష్మణ్ 50 కేజీల బియ్యంతో పాటు నిత్య అవసర వస్తువులను కుటుంబానికి శుక్రవారం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలు, చందర్, గోపాల్, నారాయణ, మంజి, దేవేందర్, రాంబాబు, రవి, హరి పాల్గొన్నారు.



# భూక్య వారి వివాహవేడుకలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి దనసరి సూర్య



అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని చవిటిగూడెం గ్రామంలో భూక్య భగవాన్–లక్ష్మి దంపతుల కుమారుడు భూక్యప్రసాద్–వరలక్ష్మి వివాహ వేడుకలో మహబూబాద్ పార్లమెంట్ యువజన ఇంచార్జ్ తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి దనసరి సూర్య పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, అశ్వాపురం మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ బేతం రామకృష్ణ, బీసీ సెల్ అధ్యక్షులు, బచ్చు వెంకటరమణ, తూము రాఘవులు, చెంచల రాము, ఎస్.కె.మోషన్, మాదాస్ సంపత్, ఆటో నరసింహారావు, గొడ్ల నాగేశ్వరరావు, మల్లెం తరుణ్, భూక్య సాయి, చందా వరప్రసాద్, మల్లెల కరుణ్, భూక్య సాయి, తదితరులు పాల్గొన్నారు.

# గుడపాటి భద్రయ్యకు నివాళులర్పించిన డాక్టర్ తుమ్మల యుగంధర్



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని నాచారంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తమ్ముడు స్వర్గీయ తుమ్మల చెన్నారావు మామ గుడపాటి భద్రయ్య మరణించారు. విషయం తెలుసుకున్న యువజన నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ భద్రయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. వీరితో పాటు ముఖ్య నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

# నవతన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – గుడ్‌ఫ్రైడే సందర్భంగా నవతన్ అనే జీసేస్ భక్తుడు శుక్రవారం 100 మంది అనాధలు, వృద్ధులకు తన కుటుంబసభ్యులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గుడ్‌ఫ్రైడేను పురస్కరించుకొని 45 రోజులపాటు దీక్షగా ఉపవాస కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భోజనంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అరటిపండ్లు, వాటర్‌బాటీల్లను అందించారు. ఈ కార్యక్రమంలో నవతన్ సతీమణి ప్రియాంక, పిల్లలు ఋషి, క్రైసి, ప్రియాన్సి, బాలు, ప్రియా, తదితరులు పాల్గొన్నారు.





# గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు



సత్తుపల్లి టౌన్, మార్చి 29, సూర్య న్యూస్ : కరుణామయుడు ఏసుప్రభువు మహాత్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే అని శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం, ఇవి ఏసుప్రభు జీవితమని ఆమె తెలియజేశారు. స్థానిక ఆర్ సి ఎం చర్చి ఆధ్వర్యంలో శిలువ యాత్రలో పాల్గొన్న ఆమె శిలువను మోసి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రైస్తవులందరూ ఉపవాస దినాల్లో ఎంత నియమనిష్ఠలతో , శ్రద్ధ, భక్తితో ప్రభువును స్తుతిస్తారో నిత్య జీవితంలోనూ ప్రతిరోజు ఈ చర్యను అనుసరించటం ద్వారా ప్రపంచం మొత్తం శాంతి ,సుఖాలతో వర్ధిల్లుతుందని ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న క్రైస్తవ సోదరులకు, సోదరీమణులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.వాసిరెడ్డి రామనాథం, టిడిపి పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు**





మధిర: సూర్య (మేజర్ న్యూస్) : యుగ పురుషుడు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ నవ వసంతంలోకి అడుగుపెట్టింది. తెలుగు ప్రజల ఆత్మగౌరవం నినాదంతో దివంగత ఎన్టీఆర్ 1982 మార్చి 29న హైదరాబాద్‌లోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్ద నాడు పార్టీని ప్రకటించారు. 'సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు' అంటూ నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 42 వసంతం లోకి అడుగుపెట్టిన సందర్భంగా మధిర నియోజకవర్గ కేంద్రమైన మధిర పట్టణంలో ని టిడిపి కార్యాలయంలో శుక్రవారం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఖమ్మం జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం హాజరై స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఆ మహనీయుని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ తెలంగాణలో పూర్వ వైభవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పేద, బడుగు,బలహీన వర్గాల వారికి ఆసరాగా ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు బడుగు, బలహీన వర్గాల వారిని ఎందరినో మంత్రులను, ఎమ్మెల్యేలను, స్పీకర్లను చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదని తెలిపారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదని ఆయన గుర్తు చేస్తారు.అనంతరం టిడిపి సీనియర్ నాయకులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు చేకూరి శేకర్ బాబు,మండల టిడిపి అధ్యక్షుడు మార్నిడి పుల్లారావు,సునీల్,గురువులు,జగన్ మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన ఉత్పత్తే లక్ష్యం



సత్తుపల్లి టౌన్, మార్చి 29, సూర్య న్యూస్ : జె.వి.ఆర్ ఓసి నూతన ప్రాజెక్ట్ ఆఫీసర్ బాధ్యతలు చేపట్టిన ప్రహల్లాద డీ జీ యం ను మైనింగ్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ రక్షణతో కూడిన ఉత్పత్తిని తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మండలంలో గుడ్ ఫ్రైడే వేడుకలు

ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉన్న చర్చిలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బనిగండ్లపాడు, అయ్యవారిగూడెం ఆర్.సి.యం చర్చిల విచారణ గురువులు ఫాదర్ తలపనేని అంథోని, ఫాదర్ సూరపలి బజాక్ ఆధ్వర్యంలో సిలువ మార్గమును గ్రామ పురవీధుల గుంట ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ, ఏసు నామంతో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనల మధ్య భక్తులు గురువుల ఆశీర్వాదం పొందారు. శుభ శుక్రవారం ఏసుప్రభు ప్రాణ త్యాగం చేసిన రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా విచారణ గురువులు ఫాదర్ తలపనేని ఆంథోని మాట్లాడుతూ యేసు సిలువ వేయబడిన తర్వాత తన చివరి ఏడు మాటలు గురించి భక్తులకు వివరించారు. క్రీస్తు సిలువ యాత్రతో మానవాళికి పాప విముక్తి కలిగిస్తుందని క్షమాగుణం, బాధ్యత, ప్రేమ,పాపపు ఒప్పుకోలు, దయాగుణాలు అలవర్చు కోవాలని అన్నారు. పాపుల కోసమే ఏసుక్రీస్తు ఈ లోకంలో జన్మించి సిలువలో రక్తం చిందించి ప్రాణాలు అర్పించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంటె ఆన్స్ కాన్వెంట్ సిస్టర్స్ ఫాతిమా, పుష్ప, జి.జి సిస్టర్, సంఘ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.






# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు




సత్తుపల్లి టౌన్, మార్చి 29, సూర్య న్యూస్ : తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.నాయకులు, అభిమానులు జెండాను ఆవిష్కరించి, నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ,నివాళులర్పించారు .అనంతరం పులిహోర ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిమ్మిడి రాంబాబు,పొట్రు వెంకట రామారావు, మల్లూరి మోహన్, రాచర్ల మోహన్ రావు, చంద్రశేఖర్, ఉండవల్లి శ్రీకాంత్ ,చల్లగుండ్ల అప్పారావు, గుత్తా వెంకటేశ్వరరావు, దారా ప్రసాద్ ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండకుడిమ కల్వరి కొండపై గుడ్ ఫ్రైడే



వైరాసూర్యమేజర్ న్యూస్: వైరా మండలం కొండకుడెమ గ్రామం సమీపంలోని కల్వరి కొండపై గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ సంఘస్తులు క్రీస్తు సిలువ యాత్ర చేపట్టారు ఈ సందర్భంగా గ్రామం నుంచి కల్వరి కొండ వరకు క్రీస్తు వేషధారణతో సిలువ మార్గాన్ని ఎత్తుకొని పాదయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా శిలువ మార్గం వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు వైరా నియోజకవర్గంలోని వైరా ఏనుకూరు కొనిజర్ల మండలాల్లో ప్రతి గ్రామంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రీస్తు మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు ప్రతి ఒక్కరూ క్రీస్తు మార్గాన్ని అనుసరించి శాంతియుతంగా మలగాలని కోరారు క్రీస్తు బోధనలు ఎంతో విలువైన అని అన్నారు సమాజంలో చెడును తొలగించి మంచి మార్గాన్ని ఎంచుకోవాలని కోరారు ఈ సందర్భంగా క్రీస్తు సిలువ మార్గం వద్ద క్రైస్తవులు ఉపవాస దీక్షలు విరమించి పూజలు నిర్వహించారు కల్వరి కొండ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కోరారు ప్రార్థనలు అనంతరం వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఫాదర్ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి డానియల్ మాజీ సర్పంచ్ ధారా వెంకటి జాన్ పాల్ యూత్ సభ్యులు జాకోబ్ దారా ప్రసాద్ గోపి రాధాకృష్ణ ముక్త మాల ప్రసాద్ రమేష్ శ్రీను పాల్గొన్నారు.



## పలు శుభకార్యక్రమాలకు హాజరైన దయాకర్ రెడ్డి

**ఖమ్మం సూర్య ప్రతినిధి :** ఖమ్మం నియోజక వర్గ పరిధిలో శుక్రవారం జరిగిన పలు శుభకార్యక్రమాలకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఖమ్మం అర్బన్ బల్లేపల్లిలో మద్దిన్ని జీవన్ కుమార్ నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్నారు.





అభినందనలు తెలిపి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. రఘునాథపాలెం మండలం పుతానితండాలో జరిగిన బానోత్ శంకర్ నాయక్ కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరయ్యారు. నూతన వధూవరులకు పట్టు వస్త్రాలను కానుకగా అందించి, నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని దీవించారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు వెంకటాపురం ఆర్.సి.యం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో పవిత్ర శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా ఆర్.సి.యం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, ఏసుక్రీస్తు పొందిన శ్రమలను గూర్చి తెలియజేస్తూ గ్రామ వీధులలో సిలువను మోస్తూ శిలువ మార్గం నిర్వహించారు.యేసు మరణం ప్రజల పాప వియోచనకు కారణమైన మరణం, కావున ఈ శుక్రవారం శుభదాయకమని క్రైస్తవులు నమ్ముతారు, క్రీస్తు శ్రమలను తెలియజేస్తూ, క్రీస్తును ఆరాధిస్తూ ప్రార్థనలు చేశారు, ఈ సందర్భంగా ప్రజలందరూ ఏసుక్రీస్తు మార్గంలో నడుస్తూ సాటివారి పట్ల ప్రేమ గౌరవంతో ఉండాలని, శాంతి సమాధానంతో యేసు ప్రేమలో జీవించాలని ప్రార్థించారు, ఈ ప్రార్థనలో సంఘస్తులు, సంఘ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఐలయ్య

**కాంగ్రెస్ కండువా కప్పిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి (కారేపల్లి మార్చి 28) మండల సీనియర్ నేత, బిఆర్ఎస్ పార్టీ సొసైటీ డైరెక్టర్,శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య శుక్రవారం హైదరాబాదు లోని వైరా



శాసనసభ్యులు రాందాస్ నాయక్ గారి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఐలయ్యకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఐలయ్య మండలంలో సీనియర్ నేతతో పాటు మంచి పేరు పొందిన నాయకుడని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరావు, కార్పొరేషన్ చైర్మన్ సత్యం,టిపిసి సభ్యులు సీతారాములు,ఏన్కూరు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు కారేపల్లి మండల సొసైటీ డైరెక్టర్ బానోతు హీరోలాల్,గుగులోత్ చింటూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వారి ఘనతను గుర్తిస్తున్న తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్



**సత్తుపల్లి టౌన్, మార్చి 29, సూర్య న్యూస్ :** తెలుగువారి ఘనతను నమోదు చేసి వాటిని విశ్వవ్యాప్తం చేసేందుకు ఏర్పడిన సంస్థ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స అని ఆ సంస్థ సీఈఓ డాక్టర్. శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో గల మేధావులు, కవులు ,కళాకారులు, విద్యావంతులు, ప్రతిభా పాటవాలను గుర్తించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు చింతపట్ల వెంకటాచారి ఆధ్వర్యంలో దీనికి కృషి జరుగుతుందన్నారు. స్థానిక విశ్వశాంతి విద్యాలయం కు చెందిన 62 మంది విద్యార్థులు శాస్త్రీయ వాస్తవాలు- వివరణ కు సంబంధించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో తమ పేరు నమోదు కొరకు కొద్ది రోజులుగా కృషి చేస్తున్నారు. ఒక్కొక్కరు ఒక్కో అంశం చొప్పున మొత్తం 62 మంది విద్యార్థులు 120 నిమిషాల పాటు ఇందుకు సంబంధించిన దృశ్య రూప వీడియోలతో నిరంతర విశ్లేషణ చేసేందుకు సాధన చేస్తున్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ పరిశీలకులు, ఆయా సబ్జెక్టులకు చెందిన న్యాయ నిర్ణేతల సమక్షంలో ఈనెల 31న మరోమారు విద్యార్థులను పరీక్షించి వారి వివరాలను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు చేయనున్నట్లు బొమ్మారెడ్డి .శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు

## విశ్వశాంతికి క్రీస్తు మార్గం అనుసరించాలి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** గుడ్ ఫ్రైడే పండుగను పెనుబల్లి మండలంలోని క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పెనుబల్లి మండలంలోని పలు గ్రామాల్లోన్ని క్రైస్తవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గుడ్ ఫ్రైడేఏసుక్రీస్తు శిలువ వేసి కల్వరి వద్ద ఏసుప్రభు యొక్క జ్ఞాపకాలను గుర్తుచేసుకొనే క్రైస్తవ మత విశ్వాసకులకి ప్రాథమికంగా సెలవు దినం. పవిత్ర వార సమయంలో పవిత్రమైన మూడు రోజుల్లో భాగంగా ఈస్టర్ ఆదివారానికి ముందు వచ్చే శుక్రవారం గుడ్ ఫ్రైడే గా, హెూలీ ఫ్రైడే గా, గ్రేట్ ఫ్రైడే అని కూడా పిలుస్తుంటారు. ఈ సందర్భంగా పెనుబల్లి ఆర్సిఎం చెర్చ్ లో శిలువను మోస్తూ క్రైస్తవ సోదరులు ఏసుక్రీస్తు గీతాలు ఆలపిస్తూ సామూహింగా పాదయాత్ర చేపట్టారు. సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ యాత్రలో పాల్గొని ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం కొంత దూరం శిలువను మోసి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు. పెనుబల్లి, వియ్యం బంజర, బైయనగూడెం, లంకపల్లి, మండల పాడు, తుమ్మలపల్లి, గ్రామాల్లో క్రైస్తవలయాల్లో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏసుక్రీస్తు మార్గంలో ప్రజలందరూ



నడవాలని ఏసుక్రీస్తు బోధనలు అనుసరిస్తూ విశ్వశాంతికి పాటుపడాలని సూచించారు.

## పదవిని ప్రజాసమస్యల పరిష్కారానికి వినియోగిస్తా







**..సన్మానించిన కమలాపురం యూత్..**

**సింగరేణి మండలాభివృద్ధికి సీఎస్ఆర్ నిధులు రప్పిస్తా..**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీఆర్వో దూదిపాళ్ల విజయ్‌కుమార్**

**సీఎం పీఆర్వోను సన్మానించిన ప్రెస్‌క్లబ్**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి 28)కష్టపడితే వచ్చిన పదవిని ప్రజాసమస్యల పరిష్కారానికి వినియోగిస్తా తప్ప పైరవీలకు తావివ్వనని సీఎం రేవంత్‌రెడ్డి పీఆర్వో దూదిపాళ్ల విజయ్‌కుమార్ అన్నారు.సింగరేణి మండలం కొత్త కమలాపురంకు గ్రామానికి చెందిన దూదిపాళ్ల విజయ్‌కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీఆర్వోగా నియమితుల్కె తొలిసారిగా సింగరేణి మండలానికి వచ్చిన సందర్భంగా అయను సింగరేణి ప్రెస్ క్లబ్, కమలాపురం యూత్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో దూదిపాళ్ల విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో గురువులు వేసిన పునాధులే తనను ఇంత స్థాయికి తీసుకవచ్చారని అప్పటి గురువులను గుర్తుచేసుకున్నారు. సింగరేణి కాలరీస్, మాధారం డోలమైట్ మైన్స్ ద్వారా మండలానికి రావల్సిన సీఎస్ఆర్ నిధులపై ఆ సంస్థల అధికారులతో చర్చించి నిధులు వచ్చేలా కృషి చేస్తానన్నారు.ఇప్పటికే సీఎస్ఆర్ నిధుల విషయమై సింగరేణి సీఎండీ బలరాంతో మాట్లాడినట్లు తెలిపారు.పార్టీలు ఏద్కెనా ప్రజా సమస్యలపై వచ్చిన వారికి తన వంతు సాయం చేస్తానని భరోసా ఇచ్చారు. అంతకు మందు ఎంపీపీ మాలోత్ శకుంతల,జీడ్పటీసీ వాంకుడోత్ జగన్‌లు మాట్లాడుతూ మండలంలో సాగునీరు, రహదారుల సమస్యలను వివరించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ సామినేని రాఘవులు,పర్సా ట్రస్ట్ చెర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు,న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావులు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలని కోరారు.మండల వాసికి పీఆర్వో కావటం అభినందనీయమన్నారు.

కమలాపురంకు చెందిన దూదిపాళ్ల విజయ్‌కుమార్‌ను ఆగ్రామ యువకులు, వివిధ రంగాలలో స్థిరపడిన వారు సన్మానించారు.విజయ్‌కుమార్‌తో పాటు ఆయన తల్లిదండ్రులు దూదిపాళ్ల భాస్కర్‌రావు-కళావతి లను సన్మానించారు. గ్రామంలో యువకులకు విజయ్‌కుమార్ స్ఫూర్తి అని వారు తెలిపారు. విద్యార్థిగా ఉన్న దశ నుండి గ్రామంలోని తోటి వారిని ప్రోత్సహించి ఉన్నత స్థితికి వెళ్లటానికి అనేక విధాలుగా సాయం అందించిన మార్గదర్శి దూదిపాళ్ల అని ఆ గ్రామ యువకులు కొనియారు. వీ కేర్ స్వచ్చంధ సంస్థ ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిలో విజయ్‌కుమార్ పాత్ర మరవలేనిదన్నారు. ఈ సందర్భంగా ఆదెర్ల శంకర్ పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,ఎంపీటీసీలు ఇమ్మడి రమాదేవి,పెద్దబోయిన ఉమాశంకర్, విద్యావేత్తలు ఎండీ.బాబు, చెవుల వెంకటేశ్వర్లు, ఎన్ఆర్ఐ అసోసియేషన్ నాయకులు నూతలపాటి నాగేశ్వరరావు, తోటకూరి పిచ్చయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్(టోనీ), గుగులోత్ భీముడు, బోడా సెట్‌రాం, వడ్డె అనంతయ్య, గుత్తా గంగయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, గమిడి నర్సింహరావు, బీఆర్ఎస్ నాయకులు జడల వెంకటేశ్వర్లు, డొంకెన రవీందర్, ఎస్‌కె.గౌసుద్దీన్, ఆదెర్ల రామారావు,టీడీపి నాయకులు పోలూరి రామారావు, యాకుబ్‌పాషా, బోడా మంగీలాల్, బీజేపీ నాయకులు కల్తి రాంప్రసాద్, తురక నారాయణ, కమలాపురం యూత్ సభ్యులు మల్లెల కోటి, రేపాల సతీష్, వడ్డె ఉదయ్, వడ్డె సంపత్, శాగంటి లక్ష్మినారాయణ, శాగంటి కిరణ్, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు అనంతారపు వెంకటాచారి,ప్రధానకార్యదర్శి పగడాల నాగేశ్వరరావు, కోశాధికారి పాలిక శ్రీనివాస్, సహాయకార్యదర్శి తేళ్ల శ్రీనివాసరావు,కే.వెంకటేశ్వర్లు,కొత్తూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ సంక్షేమ పథకాలే బిజెపి కి శ్రీరామ రక్ష

**ఖమ్మం బిజెపి ఎంపి అభ్యర్థి తాండ్ర వినోదరావు**







**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):** మోదీ పాలనలో దేశం సుభిక్షంగా వుందని, ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే బీజేపీకి శ్రీరామ రక్ష అని ఆ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు తెలిపారు. మండలంలోని ముష్టికుంట్ల, బోనకల్, రామాపురం గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ వున్నారు .ముందుగా స్థానిక సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బైక్ ర్యాలీతో రామాపురం గ్రామానికి చేరుకొని పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. పలు పార్టీల నుంచి బీ జే పీ లో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ప్రధాని మోదీ నిస్వార్థంగా పని చేస్తున్నారని వ్యాఖ్యానించారు. మరోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. జిల్లా నుంచి ఎంపీగా తనను గెలిపించాలని కోరారు . ప్రజా సంక్షేమంలో భాగమవుతాన న్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, రాష్ట్ర ,జిల్లా నాయకులు దొడ్డా అరుణ, పెరుమాళ్ల విజయరాజు, దొంతు జ్వాలా నరసింహ, ఏలూరి నాగేశ్వరావు, బోళ్ళ బిక్షపతి, గుగులోతు నాగేశ్వరరావు, తాళ్లూరి సురేశ్ ,గంగుల నాగయ్య, దొంతు రాధాకృష్ణ, జంపాల రవి, పరశురాం, పాల్గొన్నారు.

# ఖమ్మం పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకొంటాం







**అన్ని వర్గాల సంక్షేమం కోసం బి.జే.పి పని చేస్తుంది**

**పార్లమెంట్ ఎన్నికల్లో బి.జే.పి కి సైలెంట్ వేవ్ నడుస్తుంది**

**ఖమ్మం లో తాండ్ర వినోద్ రావు విజయం సాధించడం ఖాయం**

**విలేకరుల సమావేశంలో బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** రాబోయే పార్లెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంటు సీటు ను బి.జే.పి తప్పకుండా గెలుస్తుందని,కేంద్రం లో మళ్లీ బిజెపిని అధికారమని, మరోసారి మోడీ రావడం ఖాయమని తమిళనాడు కర్ణాటక సహా ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద రావు అన్నారు. శుక్రవారం ఖమ్మం లో బీజేపీ కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిన్నటి నుండి ప్రచారం ప్రారంభిం చామని, ఎక్కడికి వెళ్ళినా ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందని, ఈ ఎన్నికల్లో బీజేపీ కి సుమారు 420 పై గా సీట్లు గెలుపొందుతున్నాం, అందులో ఖమ్మం సీటు కూడా ఉంటుందన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయి, ఎక్కడికి వెళ్ళినా నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల ఆకర్షితులై బీజేపీలో చేరుతున్నారని, రేపు ఎల్లుండి పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయన్నారు. నరేంద్ర మోడీనీ మూడవసారి గెలిపించేందుకు వారి వంతు ప్రచారం చేసేందుకు ప్రజలు ముందుకు వస్తున్నారని, ఈ నంబర్ 9505439505 కు మేసేజ్ చేస్తే వారిని నరేంద్ర మోడీ సైన్యంలో కలుపుకుంటామన్నారు. పొంగులేటి సుధాకర్ రెడ్డి ఎక్కువగా ప్రయాణం చేసే రాజకీయ నాయకులు ఖమ్మం బీజేపీ అభ్యర్థిగా వినోద్ రావుకు రాష్ట్ర, కేంద్ర నాయకులు ఆశీర్వాదంతో సీటు పొందిన ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఒక సైలెంట్ వేవ్ ఖమ్మం పార్లమెంట్ పరిధిలో బీజేపీ నడుస్తుందనీ తక్కువ మాట్లాడి ఎక్కువ పని చేసే వ్యక్తి వినోద్ రావు దేశ హితంగా, సమాజ హితంగా పని చేసే వ్యక్తి వినోద్ రావు అని అన్నారు. దేశం, ధర్మం కోసం పని చేసే పార్టీ బీజేపీ పార్టీ విదేశాల్లో కూడా భారత దేశ కీతిని ప్రభలేలా చేసిన గొప్ప వ్యక్తి నరేంద్ర మోడీ. యావత్ భారత దేశంలోనీ ప్రతి ఇంటికి చేరిన వ్యక్తి నరేంద్ర మోడీ అన్నారు.సొంతంగా బీజేపీ పార్టీ 370 సీట్లు, ఎన్డీఏ తో కలిపి 400 పైగా స్థానాలతో మూడవసారి అధికారంలోకి బీజేపీ రావడం ఖాయం విపక్ష పార్టీలు ఇండియా కూటమి వారు స్కాం లు చేస్తూ జైళ్లకు వెళ్తున్నారు రైతులకు, మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ఏకైక నాయకత్వం బీజేపీ నాయకత్వం తమిళనాడు లో 3 ఏళ్ల క్రితం గో బాక్ మోడీ అన్నవారు ఇప్పుడు వాంగ (రండి) మోడీ అని స్వాగతం పలుకుతున్నారన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే రాజ్యసభ వేదికగా బీజేపి కి 400 సీట్లు వస్తాయని చెప్పారు. రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ స్టార్ క్యాంపెనేయిర్ గా పని చేస్తున్నారనీ కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటిలు ఎప్పుడు అమలు చేయాలి, అదే మోడీ గ్యారెంటీలు అయితే నిజమైన గ్యారంటీలు అధికారంలో ఉన్నా, లేకపోయినా తెలంగాణ కు 7 లక్షల కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు. 5 వ ఎకానమీ గా ఉన్న భారత దేశం 3 వ ఎకానమీ గా ఎదగాలంటే బీజేపీ మూడవసారి అధికారంలోకి రావాలని, నరేంద్ర మోడీకి బహుమతిగా ఖమ్మం సీటు కూడా గెలిపించి ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సేవ చేస్తున్న, చేయాలి అనుకునే వ్యక్తి తాండ్ర వినోద్ రావు అని ఆయనను గెలిపించి మరింత సేవ చేసేందుకు సహకరించలన్నారు. వినోద్ రావు ను గెలిపించి ఖమ్మం అభివృద్ధికి కృషి చేయాలనీ, బీఆర్ఎస్ కు ఓట్ వేసిన వృధానే, అవుతుందనీ కాంగ్రెస్ కు ఓట్ వేసినా వృధానే అవుతుందనీ బీజేపీకి ఓట్ వేసి ధర్మాన్ని గెలిపించాలన్నారు. టీడీపీ, జనసేన పార్టీలు ఎన్డీఏ లో చేరి ఆంధ్రాలో కలిసి పని చేస్తున్నారనీ తెలంగాణలో కూడా కలిసి పని చేసి బీజేపీనీ గెలిపిద్దామని అందరం కలిసి పని చేసి బీజేపీ ఎంపీ అభ్యర్థినీ గెలిపిద్ధాం అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గల్ల సత్యనారాయణ, రంగా కిరణ్, దొంగల సత్యనారాయణ, దుద్దుకూరి, వెంకటేశ్వర్లు, నున్న రవి, చావా కిరణ్, రీజన్ ఏలూరు నాగేశ్వరరావు, విజయరాజు ,సుదర్శన్ గౌడ్, శ్యామ్ రాథోడ్, నున్న రవి, దార్ల శంకర్, అల్లిక అంజయ్య, పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

















**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి పి గౌతమ్.**

**ఖమ్మం, సూర్య బ్యూరో మార్చి 29:** రానున్న లోకసభ ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలను పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి సందర్శించి, రాబోయే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్, స్ట్రాంగ్ రూంలు, రిషిప్షన్ కేంద్ర ఏర్పాట్లపై క్షేత్ర పరిశీలనలు చేశారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 సెగ్మెంట్ల వారిగా స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ రూం ల ఏర్పాట్లకు అధికారులకు సూచనలు చేశారు. క్రొత్తగా నియమిస్తున్న రెండో అంతస్తులో స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ రూం లు అనువుగా చూసుకోవాలన్నారు. స్ట్రాంగ్ రూంలకు కిటికీలు ఉండకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. భద్రతా, పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు, ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎండాకాలం దృష్ట్యా విద్యుత్ ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వాడిన ఫెన్సింగ్ ను తిరిగి ఉపయోగించాలన్నారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లు, పోస్టల్ బ్యాలెట్ లకు గదులు సిద్ధం చేయాలన్నారు. 25 అగ్నిమాపక పరికరాలు ఇప్పటికి ఇక్కడే ఉన్నట్లు, అదనంగా కావాల్సిన వాటిఏర్పాటు, స్ట్రాంగ్ రూమ్ లకు అలారం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపిడివో లను తమ తమ మండల పరిధిలో ఎన్నికల సంబంధ అన్ని ఏర్పాట్లపై బాధ్యత పెట్టాలన్నారు. కేంద్రీకృత రిషిప్షన్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించారు. ప్రవేశం, నిష్క్రమణ మార్గాలను పరిశీలించారు. పెద్ద సమూహాన్ని హ్యాండిల్ చేసే టాస్క్ జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ఇవిఎం ల రవాణా పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రిషిప్షన్ కేంద్రం లో రెయిన్ ప్రూఫ్ టెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఒకే భవనంలో 7 సెగ్మెంట్లకు సంబంధించి కౌంటింగ్ జరగనున్నందున, ఏ సెగ్మెంట్ కు సంబంధించిన ఇవిఎం లు ఆ సెగ్మెంట్ కు వెళ్లేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇవిఎం తరలింపు సిబ్బందికి సెగ్మెంట్ ల వారిగా కలర్ కోడ్ తో టీ షర్టులు ఇవ్వాలని, సెగ్మెంట్ల పేరు వాటిపై ప్రింట్ చేయించాలని అన్నారు. సెగ్మెంట్లకు సంబంధించి, నామ సూచికలు, బ్యానర్లు, స్టిక్కర్లు, రూట్ మ్యాప్ లు తదితర అన్నిటిపై ఆయా సెగ్మెంట్ కి కేటాయించిన రంగునే వాడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏ సెగ్మెంట్ కి వెళ్లే వారిని ఆ సెగ్మెంట్ కి వెళ్లేలా ప్రవేశం దగ్గర బాధ్యత గల అధికారిని ఉంచి, మార్గదర్శనం చేసేలా చూడాలన్నారు. శిక్షణా కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. శిక్షణ కు సంబంధించి పిపిటి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణ ఐపీఎస్ పి. మౌనిక, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసు త్యాగానికి ప్రతికగా నిలిచిన రోజు గుడ్ ఫ్రైడే

**- సిలువలో పలికిన ఏడు మాటలు ధ్యానం**
**- శాంతి ప్రేమ కరుణ యేసు చూపిన మార్గం**





చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - మండలపరిధిలోని రుద్రంపూర్ పేతురు దేవాలయంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా సిఎస్ఐ సంఘ కాపరి ఫాస్ట్‌రేట్ చైర్మన్ ఏసుబాబు, సెక్రటరీ రవి, రత్నరాజు, ట్రెజరర్ మేరీ కుప్పస్వామి ఆధ్వర్యంలో వనివారం నిర్వహించారు. తొలుత 12 గంటల నుండి 3 గంటల సమయం వరకు యేసు సిలువలో పలికిన 7 మాటలను ధ్యానించడం జరిగింది. పలువురు ప్రత్యేక గీతాలు ఏసుప్రభును మరిస్తూ పాటలు పాడడం జరిగింది. మొదటి మాటగా తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించు లూకా 23:34 బైబిల్ ప్రకారము వాక్యం ధ్యానం ఫాస్ట్ రేట్ చైర్మన్ ఏసుబాబు అందించడం జరిగింది. తదుపరి రెండవ మాటగా మార్తా ఏసుబాబు అమ్మగారు నేడు నీవు నాతో కూడ పరదైసులో ఉందువు.లూకా 23:43 వాక్యం ద్వారా అందించడం జరిగింది. మూడవ మాటగా అమ్మా, యిదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను, తరువాత శిష్యుని చూచి యిదిగో నీ తల్లి అని చెప్పెను.యోహాను 19:26,27 ఈ వాక్యాన్ని ఫాస్ట్ రేట్ చైర్మన్ ఏసుబాబు వివరించడం జరిగింది . తదుపరి నాల్గవ మాటగా ఏలీ, ఏలీ, లామా సబక్తానీ అని బిగ్గరగా కేకవేసెను. నా దేవా, నా దేవా నన్నెందుకు చెయ్యి విడిచితివి మత్తయి 27:46 వాక్యం ద్వారా మార్త ఏసుబాబు తల్లిగారు వివరించడం జరిగింది . ఐదవ మాటగా ఫాస్ట్ రేట్ చైర్మన్ ఎస్ బాబు లేఖనము నెరవేరునట్లు నేను దప్పిగొను చున్నాననెను.యోహాను 19:28 అను వాక్యాన్ని ధ్యానించడం జరిగింది . ఆరవ మాటగా మార్త ఏసుబాబు తల్లి గారు యేసు ఆ చిరక పుచ్చుకొని సమాప్తమైనది..యోహాను 19:30 వాక్యాన్ని అందించడం జరిగింది ఏడవ మాటగా ఫాస్ట్ రేట్ చైర్మన్ ఏసుబాబు తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించు కొనుచున్నాననెను. (లూకా 23:46) అని వాక్యాన్ని వివరించడం జరిగింది. సరిగ్గా 3 గంటల సమయంలో ఏసుప్రభును సిలువలో వేలాడదీసే సమయం వారి వయస్సు ధ్యానిస్తూ 33 గంటలు మ్రోగించిన ఆనంద్.. తదుపరి చివర ప్రార్థన సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలోమ్ రాజ్ ప్రార్థనతో గుడ్ ఫ్రైడే కార్యక్రమాన్ని ముగించారు. గుడ్ ఫ్రైడే వేడుకలకు ప్రతి ఒక్కరూ ఎంతో నిష్టతో 40 రోజులు ఉపవాసాలు ఉంటూ గుడ్ ఫ్రైడే మంచి శుక్రవారంను ఎంతో పవిత్రంగా ఆచరిస్తూ సిలువలో మా పాపాల కొరకై కల్వరిగిరిలో ఎన్నో శ్రమలోందిన ఏసుక్రీస్తుని స్మరిస్తూ ప్రతిఒక్కరూ కన్నీటితో ప్రార్థిస్తూ పాపముల కొరకై కలవరిగిరిలో ఏసుక్రీస్తును ధ్యానిస్తూ మరల మేము ఎటువంటి పాపంలో పడకుండా మమ్ములను మా కుటుంబాలని మీ ఆధీనంలో ఉంచుకోవాలని ఆ ఏసుక్రీస్తు ని వేడుకున్న భక్తులు.

# ఏసుక్రీస్తు మార్గంలో నడిచిన వారికి రక్షణ కలుగుతుంది



బూర్గంపాడు, సూర్య(మేజర్‌న్యూస్)- ఏసుక్రీస్తు చూపిన మార్గం ద్వారా ప్రజలకు రక్షణ కలుగుతుందని పాస్టర్ నాగరాజు అన్నారు. శుభ శుక్రవారం సందర్భంగా సోంపల్లి గ్రామంలోని బేతేలు ప్రార్థన మందిరంలో వాక్యాన్ని బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు సిలువలో వేలాడుతూ పలికిన ఏడు మాటల గురించి వివరించారు. సిలువలో వేలాడుతూ ఎన్నో శ్రమలను అనుభవిస్తూ వచ్చారని బోధించారు. మానవజాతికి విమోచన, విడుదల కలుగుటకై సర్వ మానవాళి కొరకు ప్రాణం పెట్టారని, ఆయన మనసులను పరలోక రాజ్యం చేర్చాలని ఆయన రక్తాన్ని మానవుల పాపముల కొరకు కలవరి సిలువలో చిందించినారని తెలిపారు. ఆయన గొప్ప దేవుడని సర్వశక్తిమంతుడని తెలుసుకొని ఏసుప్రభు దగ్గరికి వచ్చిన వారికి వచ్చిన వారికి రక్షణ కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవకులు పండగ జోసెఫ్ రాజ్ ,బర్ల వెంకటరత్నం, సంఘస్తులు పండగ రాములు ,పండగ రాంబాబు, గోపోజ్ ప్రేమ్ కుమార్, పండగల లక్ష్మయ్య, పొందు సాయిబు, గోపోజ్ దేవమణి, పండగ జ్యోతి, పెంకె ప్రేమలత, బర్ల వినీత ,పొందు రమాదేవి,పండగ ప్రత్యూష ,పండగ మేరీ రాణి, పండగ సౌజన్య ,పండగ సరస్వతి ,పండగ సుగుణ, పెంకె కృష్ణమ్మ, పండగ సుశీల ,అరవ సునీత, పండగ స్వరూప, బర్ల అనుసూర్య, బర్ల వజ్రం పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన కాచనపల్లి విద్యార్థిని యనగంటి సుమాంజలి





గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- జాతీయస్థాయి 33వ సబ్ జూనియర్ కబడ్డీ పోటీలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రం నుండి గుండాల మండలం కాచనపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని యనగంటి సుమాంజలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం ములకలపల్లి , టిటిడబ్ల్యూఆర్ఎస్ స్కూల్ నందు (9వ తరగతి) ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం తెలియజేశారు. ఈనెల 31 నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు బీహార్ రాష్ట్రం పాట్నాలో జరగబోయే 33 వ సబ్ జూనియర్ జాతీయ స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం కాచనపల్లికి చెందిన యనగంటి సుమాంజలి తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టు తరపున పాల్గొనేందుకు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె జగదీశ్వర యాదవ్ ప్రకటించారు. ఈ సందర్భంగా సుమాంజలి కి పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులు సునీత,పిడి సుజాత,పీఈటి నాన్సీ,కబడ్డీ కోచ్ కనక మహాలక్ష్మి, ములకలపల్లి పాఠశాల టీచర్స్ తోటి విద్యార్థులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# రాజ్యాంగ రక్షణ యాత్రను జయప్రదం చేయండి

**- మండల అధ్యక్షులు పిల్లి రవి వర్మ**

బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్)- కొత్తగూడెం పట్టణంలో ఏప్రిల్ 4న జరిగే రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గ ఇన్చార్జి, బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి రవి వర్మ పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ముక్కలు చేసేందుకు బిజెపి, ఆర్ఎస్ఎస్ శక్తులు అడ్డు పడుతున్నాయని బిజెపి పార్టీ అధికారంలోనికి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల మనుగడ కష్టతరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మతత్వ బిజెపికి ఓటు వేస్తే మన కళ్ళలో మనమే గుచ్చుకున్నట్లు అవుతుందని తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషికి ఫలితం ఉండదని అన్నారు. రాజ్యాంగం విరుద్ధంగా పనిచేయాలనుకుంటున్న బిజెపికి ఓటు వేయవద్దని రాజ్యాంగ రక్షణ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి పది జిల్లాలను కలుపుకొని రాజ్యాంగ రక్షణ యాత్ర రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2వ తేదీన అలంపూర్ నుంచి ప్రారంభించే రాజ్యాంగ రక్షణ యాత్ర ఏప్రిల్ 8వ తేదీన హైదరాబాదులో బహిరంగ సభ ద్వారా ముగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రానున్న దేశవ్యాప్త ఎన్నికలలో మతత్వ పార్టీ అయినటువంటి బిజెపి 400 సీట్లు పైగా గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని, రాజ్యాంగాన్ని రక్షించుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని పేర్కొన్నారు. బహుజనులంతా ఏకమై మనవాదుల కుట్రలను తిప్పి కొట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా నాయకురాలు బోడ దివ్య, ఎడ్ల అజిత్, నల్ల సందీప్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జరిగిన ఏసుక్రీస్తు సిలువ యాత్ర



**- వేలాదిమంది క్రైస్తవ భక్తుల ఆధ్వర్యంలో సిలువ గిరి వరకు సాగిన యాత్ర.**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - గుడ్ ఫ్రైడే సందర్భంగా పాల్వంచలోని ఆరోగ్యమాత చర్చి, క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు సజీవ సిలువ యాత్రను పాత్రల ద్వారా నటించి అనంతరం ఏసుక్రీస్తును ప్రత్యేకంగా తయారుచేసిన వాహనంపై నాటి పాలకులు ఏసుక్రీస్తును సులువతో కొట్టుకుంటూ వెళ్లిన తీరునే కొట్టుకుంటూ సిలువ యాత్ర పాల్వంచ పట్టణంలో ఘనంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మాత చర్చి ఫాదర్ జయరాజ్, రెజీనా స్కూల్ సిస్టర్స్ కమిటీ సభ్యులు అన్ని ప్రాంతాల లో ఉన్న చర్చిల భక్తులు కొత్తగూడెం మణుగూరు భద్రాచలం ఎల్లందు ఖమ్మం తదితర ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.



# సిపిఆర్ (అత్యవసర వైద్యం) పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**– డైరక్టర్ పర్సనల్ అండ్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్**








కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – అత్యవసర సమయాలలో రోగులకు అత్యవసర చికిత్స లైన సిబ్బంధికి బిఎల్ఎస్( బేసిక్ లైఫ్ సపోర్ట్), ఎఎల్ సిఎస్ (అడ్వాన్స్ ట్రామా లైఫ్ సపోర్ట్), సిపిఆర్ (కార్డియో పల్మనరీ రేశస్టేటింగ్) పై ఆసుపత్రులలో పని చేసే ప్రతిఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని డైరక్టర్ పర్సనల్ అండ్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం సింగరేణి మెయిన్ హాస్పిటల్‌లో కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియా సింగరేణి ఆసుపత్రుల డాక్టర్లకు, స్టాఫ్ నర్సులకు, వార్డ్ అసిస్టెంట్ లకు 2 రోజుల పాటు అత్యవసర చికిత్స అయిన బిఎల్ఎస్ (బేసిక్ లైఫ్ సపోర్ట్), ఎఎల్ సిఎస్ (అడ్వాన్స్ ట్రామా లైఫ్ సపోర్ట్), సిపిఆర్ (కార్డియో పల్మనరీ రేశస్టేటింగ్) అంశాలపై జివికె ఫౌండేషన్ వారి ఈఎంఆర్ఐ, హైదారాబాద్ డాక్టర్స్‌చే నిర్వహించిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిదీగా ఎన్‌వికె శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. సింగరేణి ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు, కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో సింగరేణి ప్రధాన ఆసుపత్రి సహా అన్ని ఏరియా ఆసుపత్రులను ఆధునీకరించామన్నారు. అన్ని స్పెషాలిటీ వైద్యులు అందుబాటులో ఉండేందుకు వీలుగా మరికొంత మంది స్పెషలిస్ట్ డాక్టర్లను కూడా నియమించుకున్నామన్నారు., అదే విధముగా ఇంకా మెరుగైన సేవలను అంధించటానికి ఖర్చులకు వెనుకాడకుండా కార్పొరేట్ ఆసుపత్రులకు కూడా రిఫరల్ చేస్తున్నామని తెలిపారు. సింగరేణియులకే కాకుండా ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలలో కూడా ప్రజలకు వైద్యం అందించటానికి మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అత్యవసర సమయాలలో రోగులకు అత్యవసర చికిత్స లైన సిబ్బంధికి గత రెండు వారాలుగా సింగరేణి వ్యాప్తముగా గల అన్ని ఏరియాలలోని 120 మంది డాక్టర్లకు, 160 మంది స్టాఫ్ నర్సులకు, 120 మంది వార్డ్ అసిస్టంట్లకు కలిపి మొత్తం 400 మంది శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను ఇక ముందు కూడా నిర్వహించి అధునాతన వైధ్య పద్దతులపై అందరికీ అవగాహన కల్పిస్తామని తెలుపుతూ, ఈ శిక్షణా కార్యక్రమలో నేర్చుకున్న అంశాలను ఆచరించటంతో పాటు ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించి అత్యవసర వేళలో వైద్యం అంధించి రోగుల ప్రాణాలను కాపాడేలా చూడాలని కోరారు. అనంతరం ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లకు, స్టాఫ్ నర్సులకు, వార్డ్ ఆసిస్టంట్లకు సర్టిఫికెట్ల ప్రధానం చేసి, సింగరేణి వైద్య సిబ్బంధికి శిక్షణ ఇచ్చిన జివికె ఫౌండేషన్ వారి ఈఎంఆర్ఐ, హైదారాబాద్ డాక్టర్లను అభినంధించారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ పి.సుజాత, ఏసిఎంఓ విక్టర్ వందనం, డివైసిఎంఓ సునీల, మట్రొన్ మిస్, డాక్టర్‌లు కృష్ణమూర్తి, వి.శ్రీనివాసరావు, మాలతి, ఈఎంఆర్ఐ డాక్టర్లు రవీన్, జావీద్, సతీష్, మధుసూదన్, డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, వార్డ్ అసిస్టెంట్ లు, సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్ సింగరేణి ప్రధాన ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

**– డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )– లోక కరుణామయుడు ఏసుక్రీస్తు మహాత్యాగానికి గుర్తుగా నిర్వహించే పండుగ గుడ్ ఫ్రైడే అని డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా పాత పాల్వంచ రామానందతీర్థ కాలనీ లోని సిఎస్ఐ చర్చిలో జరిగిన ప్రార్థనల్లో కొత్వాల పాల్గొని క్రైస్తవ సోదరులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. చర్చి పాష్టర్ అనిల్ బాబును కొత్వాల శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ శాంతికి, సామరస్యానికి చిహ్నం అయిన జీసస్ బలిదానా దినాన్ని యావత్ ప్రపంచం గుడ్ ఫ్రైడేగా జరుపుకుంటారన్నారు. ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి రక్ష అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గుర్రం వెంకటేశ్వర్లు (జివి), తంబళ్ళ వెంకట నారాయణ, గడదేసి ప్రభాకర్, వాసుమల్ల సోమయ్య, గుర్రం జానయ్య, కాంగ్రెస్ పార్టీ ఎల్ డి ఎం కన్వీనర్ బద్ది కిషోర్, నాయకులు కాపా శ్రీను, వజ్జల రాము, గండు భరత్, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో ఘనంగా గుడ్ ఫ్రైడే

–





## ప్రదర్శనకు హాజరైన క్రిస్టియన్ సోదరులు

పాల్వంచ రూరల్ ,సూర్య (మేజర్ న్యూస్ )– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని ఆరోగ్య మాత చర్చి ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వందలాది మంది భక్తులు తరలి రాగా పట్టణంలోని ఆరోగ్య మాత చర్చి నుంచి ఏసుక్రీస్తు 18 జన్మ వృత్తాంతాలకు సంబంధించిన వివరాలతో భారీ ప్రదర్శన నిర్వహిం చారు. భారీ కంటైనర్ పై ఏసుక్రీస్తు శిలువ మోసే దృశ్యాలను బటులు ఆయనను చిత్రహింసలకు గురి చేసే దృశ్యాలను చూసిన భక్తులు బోరున విలపించారు. భద్రాచలం జాతీయ రహదారికి ఇరువైపులా క్రిస్టియన్ సోదరులు బారులు తీరారు. ర్యాలీ పొడవున క్రిస్టియన్ సోదరులు ఏసు క్రీస్తు ప్రదర్శనకు తరలివచ్చారు. ఆ రోగ్య మాత చర్చి ఫాదర్ జయరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఏర్పాట్లు భక్తుల మన్ననలు పొందాయి. పట్ట ణంలోని శ్రీనివాస కాలనీలో గల కార్మెల్ గిరి పైన ఏసుక్రీస్తును శిలువ వేసే దృశ్యాలను భక్తులు తిలకించి కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కా ర్యక్రమంలో పాల్వంచ తో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన క్రిస్టియన్ సోదరులు, పాస్టర్లు హాజరయ్యారు.



# అనారోగ్యాలతో అల్లాడుతున్న ప్రజలు

**– సమస్యలపై ప్రభుత్వమే సర్వే నిర్వహించాలి**

**–పి వై ఎల్ నాయకులు ముసలి సతీష్ డిమాండ్**




చర్ల,సూర్య (మేజర్ న్యూస్)– చర్ల మండలంలోని ఏ గ్రామాలలో చూసినా ప్రజలు విష జ్వరాలతో అల్లాడిపోతున్నారు, ఇటు ప్రభుత్వ ఆసుపత్రులు గాని ప్రైవేటు ఆసుపత్రిలో గాని ఎందులో చూసినా జ్వర పీడుతులే కనిపిస్తున్నారు, ఈ జ్వరాల వల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు విష జ్వరాలు కిడ్నీ సమస్యలు రోగ నిరోధక శక్తి తగ్గిపోవడం లాంటి జబ్బులతో ప్రజలు మంచాన పడుతున్నారు ఈ సమస్యలు ఎందుకు వస్తున్నాయి దేని ద్వారా వస్తున్నాయి అనేది ప్రభుత్వం సర్వే చేయాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి సతీష్ అధికారులు కోరారు.గత సంవత్సర కాలంగా గ్రామాలలో ప్రజలు అనేక రోగాలకు బలవుతున్నారు. దీనిపై గతంలో అధికారులకు వినతి పత్రాలు కూడా ఇచ్చి ఉన్నాము సర్వే చేయాలని ప్రభుత్వ వైద్య అధికారులను నియమించాలని హాస్పిటల్ లో సమస్యలను పరిష్కరించాలని కనీస సౌకర్యాలు నెలకొల్పాలని చెప్పియున్నాము ఇంతవరకు ఆ సమస్యలను పట్టించుకున్న నాధుడే లేడు ఒక మేరకు చర్ల మండలం పై ప్రభుత్వాలు సవితి తల్లి ప్రేమను చూపిస్తున్నాయి అనేది కళ్లకు కట్టినట్టుగా అర్థమవుతుంది ఈ ఏజెన్సీలో గిరిజనులు ఎక్కువ మంది నివసిస్తున్నారు అనారోగ్యాలకు గురవుతున్నారు వారి పట్ల జాలి దయ గుణం లేకుండా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆయన తెలియజేశారు తక్షణమే ప్రభుత్వ అధికారులు గ్రామాలలో సర్వే చేసి అనారోగ్య సమస్యలకు కారణాలయంతో తెలుసుకొని ఆ సమస్యలను పరిష్కరించకపోతే ప్రగతిశీల యువజన సంఘం పిఓఎల్ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలు చేయవలసి వస్తుందని తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో పీ వై యల్ మండల నాయకులు సెంకర్ పెద్దిరాజు వంశీ నరసింహ రాజేష్ పాల్గొన్నారు.

## స్వర్గధామం నిర్వాహణ కమిటీ సమావేశం

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )– స్వర్గధామం లో అధ్యక్షుడు సామినేని కోటేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించి సంభందిత అధికారులకు వినతిపత్రాలు అందించి పరిష్కార దిశ గా క్రుషిచేయాలని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. దీనిలో భాగంగా ఫ్రీజర్ బాక్సులకు వసూళ్లు చేస్తున్న నిర్వహాణ ఖర్చులు నిమిత్తం రూ 500/–లను ట్రెజరర్ ద్వారా అకౌంట్ నిర్వాహణ చేయాలని, వున్నటువంటి రెండు బోర్ వెల్స్ ను మరమ్మతులు చేయించాలని,శవ దహనం కోసం నాలుగు ప్లాట్ ఫార్మ్స్ ఏర్పాటు చేయాలని,గడ్డి , పిచ్చి మొక్కలు తొలగించాలని, గేట్లు ,ఇతర నిర్మాణాలకు రంగులు వేయించాలని,కేటిపిఎస్ నుండి వచ్చే వాటర్ లైన్స్ ప్రెజర్ ను పెంచాలని, కేటిపిఎస్ లో తొలగించిన చెట్ల కర్రలను స్వర్గధామంలో ఉపయోగించుటకు సీ ఈ ని కలిసి స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయమని కోరాలని, స్వర్గధామంలో సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని, స్త్రీ లకు,,పురుషులకు వేరు వేరుగా బాత్ షవర్స్ ఏర్పాటు చేయాలని విస్తృతంగా చర్చించి తీర్మాణం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో బత్తుల వెంకటేశ్వర్లు,కాపర్తి వెంకటచారి,కొండెం వెంకన్న, సూర్యదేవర శివ ప్రసాద్,పొందూరి నర్సింహారావు,కట్ల శ్రీనివాసరావు,చావా జగన్మోహన్ రావు, కొమురవెల్లి రవీందర్,శనగ రామచందర్ రావు పాల్గొన్నారు.



# టివివిపి ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

-ముఖ్యమంత్రి స్పందించి కార్మికుల సమస్య పరిష్కారానికి చొరవ చూపాలి.
-పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే ఏప్రిల్ 1నుండి సమ్మె చేస్తాం.
-పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ కు సమ్మె నోటీసు
- ఏఐటీయూసీ కార్మిక నాయకులు




.పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – టివివిపి ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 5 నెలలుగా జీతాలు లేక చాలీచాలని జీతాలతో కాలం వెళ్లదీస్తున్న కార్మికులకు మూలిగే నక్క మీద తాటికాయ పడినట్లు జీతాలు సకాలంలో రాక కార్మికులు కుటుంబాల పోషణ ఎల్ల తీయలేక అవస్థలు పడుతున్నారన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు 1వ తేదీ జీతాలు చెల్లిస్తామని చెప్పి ఉన్నారని ఆ హామీని అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే ఏప్రిల్ 1 నుండి నిరవేదిక సమ్మె రాష్ట్రవ్యాప్తంగా చేయబోతున్నట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ముక్కెంటేశ్వరరావు కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో బికేయంయు జిల్లా సహాయ కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు వీపద్మజ, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వీశంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నరపు వెంకటేశ్వర్లు, ఎస్ కె పాషా, రామకృష్ణ, కనకదుర్గా, అజయ్, నాగలక్ష్మి, పద్మ, స్వరూప, జ్యోతి, రము, దినేష్, గోపాల్, రామకృష్ణ, సుజాత, రుక్మిణీ, హుస్సేన్, సత్యవతి, హేమంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు





ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని ఆర్ సియం సిఎస్ ఐ చర్చిలతో పాటు మర్కోడు జిన్నేలగూడెం గ్రామాల్లోని పెంతుకోస్తు దేవాలయాల్లో క్రైస్తవులు గుడ్ ఫ్రైడే వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆర్సిఎం విచారణ గురువు ఫాదర్ కూరపాటి యాకోబు, సిఎస్ఐ పాస్టర్ గుజ్జర్లపూడి ఏసుపాదం, ఫెలోషిప్ అధ్యక్షులు వర్మ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఏసు ప్రభు సిలువ వేయబడిన రోజున శుభశుక్రవారం వేడుకలను క్రైస్తవులు పురవీధుల గుండా బహిరంగ స్లీవ మార్గం, సుల్వారాధన, సిల్వ పై పలికిన 7 మాటలను క్రైస్తవ భక్తులకు వివిధ చర్చలలోని బోధించారు. ఏసుప్రభు శుక్రవారం సిలువ వేయబడి శనివారం తెల్లవారుజామున మృత్యుంజయుడై పునరుద్దాన ఏసుప్రభు వేడుకలను క్రైస్తవ విశ్వాసులు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ వేడుకల్లో మేరీ శాంతి, దామరిస్ స్వర్ణ జ్యోతిర్మయి యానిమేటర్ ప్రభాకర్ సంఘ నాయకులు కర్కపల్లి నాగేశ్వరరావు రాంబాబు రామ్మూర్తి, నలిపిది కన్నయ్య, నిట్ట ప్రవీణ్, కర్కపల్లి సుధాకర్, చిరంజీవి, దాసు, అబ్బాస్, గాడిదల బాబు, స్వామిదాస్, సులోచన, మనమ్మ, బయమ్మ, కౌసల్య, చిట్టెమ్మ, సుజన, సుజాత, విజ్జమ్మ, మౌనిక, సంగీత, రాజీవ్, మంగ, అన్నపూర్ణ, లలిత, రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకలో పాల్గొన్న జిల్లా డిసిసిబి డైరెక్టర్,ఎంపీపీ



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని చవిటిగుడెంలో భూక్యా భగవాన్, లక్ష్మి దంపతుల కుమారదు ప్రసాద్, వరలక్ష్మి ల వివాహా రిసెప్షన్ వేడుకల్లో జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, ఎంపీపీ ముత్తినేని సుజాత పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి షరీఫ్, ఎంపీటీసీ ఎనిక రవి,మండల కాంగ్రెస్ నాయకులు ముత్తినేని వాసు,వేములపల్లి రమేష్,భూతం వెంకటేశ్వర్లు,వలబోజు మురళీకృష్ణ, తాడబోయిన వెంకటేశ్వర్లు, బాగం మహేష్,గొలుసుల రామయ్య, అక్కినపల్లి రమేష్,మల్లెం కరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వమానవాలికి శాంతి మార్గం చూపిన యేసుక్రీస్తు

– విద్వేషాలు లేని సమాజ స్థాపనకు కృషి చేయాలి
– సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్ పాషా

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) – విశ్వమానవాళికి శాంతి మార్గం చూపిన యేసుక్రీస్తు ప్రపంచానికే ఆదర్శమని, అయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్ పాషా కోరారు. శుక్రవారాన్ని పురస్కరించుకొని పట్టణ, పరిసర మండలాల్లోని చర్చిలను సందర్శించి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ విద్వేషాలు లేని సమాజ స్థాపనకు క్రైస్తవ మిషనరీలు, అనేక స్వచ్చంద సంస్థలు కృషిచేస్తున్నాయని వీరికి ప్రతిఒక్కరు సహకారం అందించాలని కోరారు. ప్రజలకోసం తన ప్రాణాలు అర్పించిన సందర్బంగా జరుపుకునే శుభశుక్రవారం దినాన్ని క్రైస్తవ కుటుంబాలు ఘనంగా జరుపుకోవాలని, నేలపై రోజులపాటు సమాజహితంకోసం, యేసుక్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ క్రైస్తవ సోదరులు ఉపవాసాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వి పూర్ణచందర్ రావు, పరమేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయండి.

– మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) – రాజ్యాంగ రక్షణ యాత్ర మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నేతృత్వంలో ఏప్రిల్ 2వ తారీఖున అలంపూర్ నుంచి ప్రారంభించే రాజ్యాంగ రక్షణ యాత్ర ఏప్రిల్ 8వ తారీఖున హైదరాబాదులో బహిరంగసభ ద్వారా ముగింపు కార్యక్రమాలను జయప్రదం చేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదురుగా గల ఎస్సీ, ఎస్టీ ఆఫీసులో మాల మహానాడు జాతీయ, జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పూల రవీందర్ మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ అద్దంకి దయాకర్ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి పది జిల్లాలను కలుపుకొని ఈ రాజ్యాంగ రక్షణ యాత్ర నిర్వహించబడుతుందన్నారు. ఈ ఒక రాజ్యాంగ రక్షణ యాత్ర ముఖ్య ఉద్దేశం రానున్న దేశవ్యాప్త ఎలక్షన్లో మతతత్వ పార్టీ అయినటువంటి బిజెపి 400 సీట్లు పైగా గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నది, మరి రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన ఆవశ్యకత మనందరిపైన ఉన్నదని, మతతత్వ పార్టీ అయినా బిజెపికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాల్సిన అవసరముందన్నారు. దేశం యొక్క ఎలక్షన్లో దళిత గిరిజన బహుజనులందరూ కూడా బిజెపేతర పార్టీకి ఓటు వేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి దళిత, గిరిజన, బహుజన అందరికి కూడా వివరించే విధంగా ఈ రాజ్యాంగ రక్షణ యాత్ర ఉంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి దళిత గిరిజన బహుజన అందరూ కూడా మద్దతు తెలిపి ఈ యాత్రను విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జిల్లాకు ఏప్రిల్ 4వ తారీఖున పోస్ట్ ఆఫీస్ సెంటర్లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు ఈ యాత్ర చేరుకుంటుందని, జిల్లాలో ఉన్నటువంటి మేధావులు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వాదులు, దళిత, గిరిజన బహుజనులందరూ కూడా ఈ యాత్రకు సంఘీభావం తెలుపుటకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి మాల మహానాడు జిల్లా కమిటీ, మండల కమిటీ, గ్రామ కమిటీల నాయకులు హాజరవడం జరిగింది.




## గుడిసె వాసులకు తాగునీరు అందించాలని కోరంకు సిపిఎం వినతి.

ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు మండలం లోని సీఎస్పీ బస్తీ గ్రామపంచాయతీ రాజీవ్ నగర్ శివారులో దేవులపల్లి యాకయ్యనగర్లో గత ఐదేళ్ళు గా నివాసముంటున్న పేద ప్రజలు త్రాగునీటికి కోసం అనేక అవస్థలు పడవల్సి వస్తుందని వారికి త్రాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ను శుక్రవారం వారి నివాసం కోయగుడెంలో సీపీఎం పార్టీ అధ్వర్యంలోగుడిసె వాసులు కలసి వినతిపత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పందించి వెంటనే అధికారులతో మాట్లాడి గుడిసె వాసులకు త్రాగు నీరు అందించే ఏర్పాట్లు చేయాలని కోరారు. ఎమ్మెల్యే స్పందించి అధికారులకు ఆదేశాలు ఇచ్చినందుకు సిపిఎం పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అబ్దుల్ నబి, దారావత్ రాందాస్,వీరభద్రం,భీముడు,నర్సయ్య,సంతోష, కౌసల్య ప్రమీల సుగుణ,కోటమ్మ, నీలా రాణి,పద్మ,మంగ, ఎస్తేరు,జ్యోతి,కమల, తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ పాలెంలో ఇఫ్తార్ విందు







**కొణిజర్ల సూర్య మేజర్ న్యూస్**

కొణిజర్ల మండలం అమ్మపాలెం గ్రామంలో నిర్వహించిన శుక్రవారం నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్య క్రమంలో మంత్రి పొంగులేటి క్యాంప్ కా ర్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పాల్గొన్నారు. ముస్లిం మైనారిటీ పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివా సరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాంపుడి రోశయ్య, పొట్లపల్లి శేషగిరిరావు, రాయల పుల్లయ్య, షేక్ గాలిబ్ పాషా, గుండ్ల కోటేశ్వరరావు, షేక్ రంజాన్, కొనకంచి మోషే,పొట్లపల్లి హుస్సేన్, షేక్ పాషా, సలీమ్, మౌలానా, మత పెద్దలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తిరుపతమ్మ మొక్కు చెల్లించుకున్న పొంగులేటి అభిమాని




**ఖమ్మం రూరల్ : సూర్య మేజర్ న్యూస్**

గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మా ణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గెలు పుని కోరుతూ గుదిమళ్ల గ్రామా నికి చెందిన రానేరు మురళి అనే అభిమాని తిరుపతమ్మ తల్లి, గోపయ్య స్వామికి ప్రభలు ఏర్పాటు చేస్తానని మొక్కుకున్నాడు. ఈ సందర్భంగా ఆ మొక్కును శుక్రవారం తీర్చు కున్నాడు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రజల ఆశీస్సులు, దీవెనలతోనే పొంగులేటి ఎమ్మెల్యే గా గెలిచి మంత్రి అయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీర అశోక్ నాయక్, కొప్పుల చంద్రశేఖర్ , రానేరు యాదగిరి, సూదగాని ఉపేందర్, గునిగంటి రమేష్, కర్లపుడి భద్రకాళి, సైదులు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పేరం భరత్, యాదగిరి, శ్రీనాథ్, వేముల రవి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ జూగుంట్ల శ్రీనివాస రావుకు ఘన సన్మానం

**ఖమ్మం :సూర్య మేజర్ న్యూస్**





గౌరవ డాక్టరేట్ అవార్డ్ గ్రహీత శ్రీ జూగుంట్ల.శ్రీనివాస రావు కి శ్రీ జయవిలాసిని డెవల్పర్స్అండ్ నిర్మాణ సంస్థ ప్ర.లిమిటెడ్ ఖమ్మం వారిచే ఘన సన్మానం జరిగింది . ఈ సందర్భంగా జాబిల్లి హెూమ్స్ సీఎండీ డాక్టర్ వై సైదులు మాట్లాడుతూ శ్రీనివాసరావు కి గౌరవ డాక్టరేట్ అవార్డ్, తెలంగాణ ప్రభుత్వం చే దళిత రత్న, జాతీయ అంబెడ్కర్ సేవారత్న అవార్డులు రావటం వారి సేవాకార్యక్రమాలకు నిదర్శనమని అన్నారు. అనంతరం సంస్థ లోని అందరూ శ్రీనివాస రావు మానవతా వాది , డా బాబాసాహెబ్ ఆశయాలను సాధించటానికి నిత్యం ఆలోచించటం గొప్ప మనసుకు గుర్తు అని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సిఎండి.డా" కుంచపు.రాంబాబు పాల్గొని అభినందనలు తెలిపారు . డా"జూగుంట్ల.శ్రీనివాస రావు డా.బాబాసాహెబ్ భావజాల ప్రచారకులుగా పనిచేస్తూ , పేద విద్యార్థుల పై చదువులకై ఆర్థిక సహాయం చేయటం, పేద రోగుల , అనాథల దీనిస్థితి చూసి ఆదుకోవడం శ్రీనివాసరావు ప్రత్యేకత అని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా చైర్మన్ చిలకబత్తిని.కనకయ్య అన్నారు . డా.శ్రీనివాసరావు సతీమణి శ్రీమతి జూగుంట్ల.రమాదేవి మాట్లాడుతూ నా భర్త శ్రీనివాస్ సమాజ హితం కొరకే పనిచేస్తారని , ప్రజల కష్టాలను తన కష్టాలుగా అర్థం చేసుకుని స్పందిస్తారని , అదే నాకు ఇష్టం అని అందుకే వారిని అనుసరిస్తానని , గొప్ప మానవతావాది నా భర్త అని అందుకు నాకెంతో గర్వంగా ఉందని అన్నారు . శ్రీ జయవిలాసిని దేవలపర్స్ మరియు నిర్మాణ సంస్థ ప్ర.లిమిటెడ్ డైరెక్టర్స్ అందరూ పాల్గొని తమ తమ అనుబంధాలనూ గుర్తు చేసుకొని హృద్యపూర్వక అభినందనలు తెలియజేశారు . డా.జూగుంట్ల.శ్రీనివాస రావు స్పందిస్తూ తన తోటి మిత్రులు అందరికి ధన్యవాదాలు తెలుపుతూ తన జీవితము అనేక శ్రమలతో మిలితమైందని , శ్రమిస్తే విజయాల బాట కనిపిస్తుందని , మనం వచ్చిన నాటి పరిస్థితులే నా జీవితానికి చుక్కాని అని , అందరూ బాగుండాల అనే వ్యక్తి ఆదర్శంగా నిలుస్తాడని , నా తల్లిదండ్రులు , నా సతీమణి రమాదేవి నాకు బలం అని చెప్పుకున్నారు . ఘనమైన సత్కారం చేసిన డైరెక్టర్స్ కు మరియు ఎం.డి.కుంచపు.రాంబాబు కు ధన్యవాదాలు జై భీములు చెప్పారు.

భారత తపాలా శాఖలో ఉద్యోగిగా పనిచేస్తూ తపాల జీవిత బీమా(PLI)లో జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో (ప్రథమ) ముందు వరుసలో ఉండి దేశస్థాయిలో 2013-14 లో 10 కోట్ల వ్యాపారం చేసి గౌరవ పోస్టర్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ జనరల్ చేతుల మీదుగా టాప్ 2 అవార్డ్ అందుకున్నారు . పోస్టల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర అధ్యక్షులుగా గత 15 సంవత్సరాలుగా అనేక అవార్డులు పొందారు . ఆల్ ఇండియా తపాలా శాఖలో ఎస్సీ ఎస్టీ ఆర్గనేషన్లో రాష్ట్ర , జిల్లా కార్యదర్శిగా మరియు రాష్ట్ర అధ్యక్షులుగా ఆల్ ఇండియా ప్రచార కార్యదర్శిగా ఉద్యోగుల సంక్షేమం కొరకు నిరంతరం పాటుపడుతున్నారు . ఈ కార్యక్రమంలో సీనియర్ డైరెక్టర్ అంబాల వెంకటేశ్వర్లు మరియు డైరెక్టర్లు రామకృష్ణ రెడ్డి , రామారావు , జె సునీల్ , విజేందర్ , శ్రీకాంత్ , రవికుమార్ , JVD మార్కెటింగ్ మిత్రులు/రాలు , ఏపూరి ప్రేమ కుమార్ , మొల ప్రేమ కుమార్ , వీరబాబు , సురేష్ , శిల్ప , ఉమా , ఝాన్సి , శ్రీ విద్య , ఇంకా తదితర JVD సిబ్బంది , డా.జమ్మి. వీరబాబు , ఉయ్ ఆర్ ఫర్ యూ సంస్థ ఫౌండర్ చిలకబత్తిని శ్రీకాంత్ పాల్గొన్నారు.

# పాయపూరు పెద్ద చెరువు పాస్ పుస్తకాలపై విచారణ జరిపించండి

## -సర్వే నిర్వహించి భూములను స్వాధీనం చేసుకోవాలి

## -ఆర్డీవోకు ఆయకట్టు రైతుల ఫిర్యాదు

**కల్లూరు మార్చి29(సూర్య న్యూస్)**



మండల పరిధి పాయపూరు పెద్ద చెరువు ముంపు భూములలో అక్రమంగా పాస్ పుస్తకాలు పొందిన రైతులపై , పాసు పుస్తకాలు జారీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని పాయపూరు చెరువు ఆయకట్టు రైతులు కోలేటి శ్రీను, గజ్జల కృష్ణయ్య, ఎన్ వీరన్న, నుంసావత్ చందు, రాములు ధరావత్ రామకృష్ణ , నూన్ సావత్ అమృ , ధరావత్ రాంబాబు, నుంసావత్ నాగులు కల్లూరు ఆర్డీవో కు ఫిర్యాదు చేశారు .ఈ మేరకు పాయపురు చెరువు ఆయకట్టు రైతులు శుక్రవారం విలేకరులతోమాట్లాడుతూ చెరువు ఆక్రమణ విషయంపైఆర్డీవోకు ఫిర్యాదు చేసామన్నారు.పాయపూరు పెద్ద చెరువు ముంపు గురయ్యే లోతట్టు భూముల కు అక్రమంగా పట్టాలు చేయించుకుని, పాస్ పుస్తకాలు పొందిన రైతులుఅదే చెరువు మట్టి త్రవ్వి భూముల ఎత్తు పెంచుతున్నారని, అదేవిధంగా చెరువుకు మూడు వైపుల నుండి కట్టలు పోయటం వల్ల చెరువు నానాటికి కుచించుకుపోతుందని రైతుల ఆందోళన వ్యక్తం చేశారు.107 ఎకరాల విస్తీర్ణం గల ఈ చెరువు ఆయకట్టులో సుమారు 400 ఎకరాల భూములు సాగుతున్నాయని, రైతులు పేర్కొన్నారు. అక్రమంగా పట్టాలు పొందిన కొంతమంది వ్యక్తులు చెరువు శిఖం, ముంపు భూములను ఆక్రమించుకొని మట్టితోలి ఎత్తి పెంచడంతో చెరువు వైశాల్యం చాలావరకు తగ్గిపోయిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. పాయపూరు పెద్ద చెరువుకు సంబంధించిన సుమారు 70 ఎకరాలకు పైగా అక్రమార్కుల ఆధీనంలో ఉందని రైతులు స్పష్టం చేశారు. వెంటనే సర్వే నిర్వహించి చెరువు సంబంధించిన భూమిని అక్రమార్కుల నుండి స్వాధీనం చేసుకొని, అక్రమ పద్ధతుల ద్వారా పహానిలో , ధరణిలో నమోదయిన పొందిన పాసు పుస్తకాల ను వెంటనే రద్దు చేయాలని రైతులు ఆర్డీవోను కోరారు.

# ఘనంగా గుడ్ ఫ్రై డే

కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మార్చి (29) : మండల పరిధిలోని పలు గ్రామాలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలతో ఉపవాస దీక్షలతో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు .కల్లూరు లోని ప్రధాన రహదారిపై ప్రత్యేక ప్రార్థనలు తో పాటు బైబిల్ వాక్యాలు గీతాలతో 14 సార్లు క్రీస్తు ప్రభువు పడిన శ్రమలను వారు స్మరించుకుంటూ, పురవీధులలో బహిరంగ సిలువ ప్రదర్శన చేశారు. ప్రభువు మరణం ను ప్రభువు పడిన శ్రమలను, ప్రజలకు కండ్లకు కట్టినట్టుగా వారు ప్రదర్శించారు .మత గురువులు నరేష్ జోష్ ,ఆనంద్ లు గుడ్ ఫ్రై డే పూజలు చేశారు. కల్లూరు పేరువంచ కప్పల బంధం ,పాయపూరు ,లింగాల, కృష్ణయ్య బంజర, పుల్లయ్య బంజర, తదితర గ్రామాల క్రైస్తవులు కల్లూరులో పాల్గొన్నారు. అదేవిధంగా పెద్ద కోరుకొండిలోని ఆర్ సి ఎం చర్చి వద్ద నుండి



నాలుగు కిలోమీటర్ల మేర పాద యాత్రతో ప్రత్యేక ప్రార్థనలు ప్రభువు 14 సార్లు పడిన పాటులను స్మరించుకుంటూ, ప్రత్యేక గీతాలా పనలతో ,బైబిల్ వాక్యాలతో, ప్రభువు మరణ సమయంలో పడిన శ్రమలు బాధలు ను, కండ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. వెన్నవల్లి గుట్ట వద్ద మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రార్థనలు జరిగాయి. మత గురువులు జోజిబాబు, గుడ్ ఫ్రై డే ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న కోరుకొండి , తాళ్లూరు వెంకటాపురం, పెద్ద కోరుకొండి ,చెన్నూరు ఎర్ర బోయినపల్లి, వెన్నవల్లి, కిష్టారం, పోచవరం, తదితర గ్రామాల నుంచి క్రైస్తవులు యువతీ ,యువకులు, సంఘ పెద్దలు, ఉపదేశకులు ,కన్య స్త్రీలు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్షలు నేటితో ముగిశాయి. సి ఎస్ ఐ చర్చిలలో ప్రత్యేక పూజలు ప్రార్థనలు జరిగాయి.

# సొసైటీ డైరెక్టర్ వెంకటరెడ్డి పై హత్యాయత్నం...!

## -జాతరలో కత్తితో పొడిచేందుకు యత్నించాడని ఫిర్యాదు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలం లోని చెరువుమాధారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం డైరెక్టర్ కాటం వెంకటరెడ్డి పై హత్యాయత్నం జరిగిందని బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితుడు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని చెరువు మాధారం లో జరుగుతున్న అంకమ్మ జాతర సందర్భంగా గురువారం రాత్రి కుటుంబ సభ్యులతో వెంకటరెడ్డి జాతర వద్దకు వెళ్లారు. వెంకటరెడ్డి పిల్లలకు ఆట బొమ్మలు కొనుగోలు చేస్తుండుగా... అదే గ్రామానికి చెందిన మరో సొసైటీ



డైరెక్టర్ అనిల్ తన పై దాడి చేసినట్లు ఫిర్యాదు లో పేర్కొన్నారు.కత్తి చేత పట్టుకుని చంపుతానని బెదిరించటంతో తన భార్య అడ్డుపడటం వలన తనను చంపలేదని ఆవేదన వ్యక్తం చేశాడు.అక్కడ నుంచి భయం తో పరుగులు తీశామని పేర్కొ న్నారు. సొసైటీ ఎన్నికల నేపథ్యంలో పాత కక్షలు ను దృష్టిలో ఉంచుకొని తనపై హత్యాయత్నం చేస్తున్నాడని వాపోయాడు. తనకు న్యాయం చేయాలని అతని నుంచి రక్షణ కల్పించాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ఆటో....

## ఇద్దరి పరిస్థితి విషమం





చింతకాని సూర్య మేజర్ న్యూస్:- ఖమ్మం టు బోనకల్ ప్రధాన రహదారిపై పందిళ్ళపల్లి గ్రామం కరెంట్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి వెల్డింగ్ షాప్ వద్ద ఆగి ఉన్న TS 07 UM 5151 నెంబర్ గల లారీని పందిళ్ళపల్లి నుంచి జగన్నాథపురం వైపు వెళుతున్న TS 04U 0924 నెంబరు గల ఆటో ఆటో ఢీ కొట్టడంతో ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న తోట గోపి 22 సంవత్సరాలు తండ్రి పేరు జానకి రాములు నివాసం జగన్నాథపురం ఆటో డ్రైవర్ గా వృత్తిచేస్తూ జీవిస్తున్నాడు. ప్రమాదంలో గాయపడి మరొకరు ఈర్ల మహేష్ 25 సంవత్సరాలు తండ్రి పేరు యాదగిరి సూర్యాపేట మండలం రేవూరు గ్రామం నివాసి పందిళ్ళపల్లి గ్రామంలో జరగనున్న వివాహ కార్యక్రమానికి హాజరై తిరుగు ప్రయాణం చేస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది ప్రమాదంలో గాయపడిన పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని 108 అంబులెన్స్ ద్వారా ఖమ్మం ఆసుపత్రికి తరలించారు చింతకాని ఎస్ఐ ఎస్.కె నాగుల కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ లోకి బోయినపల్లి

వైరాసూర్యమేజర్ న్యూస్::- వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయినపల్లి కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గత కొంతకాలంగా బిఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్న బోయినపల్లి కృష్ణమూర్తి శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపదాస్ మున్షి ట్రాన్స్ పోర్ట్ మినిస్టర్ పొన్నంప్రభాకర్ రావు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాతృ సంస్థలో చేరినందుకు సంతోషంగా ఉందని కృష్ణమూర్తి తెలిపారు పార్టీ ప్రతిష్టకు భంగం కలగకుండా పార్టీ ఎదుగుదల కృషి చేస్తానని ఆయన అన్నారు.



# తెలంగాణ మైనారిటీ గురుకులంలో ప్రవేశాలకు దారఖాస్తుల ఆహ్వానం



సత్తుపల్లి టౌన్, మార్చి 29, సూర్య న్యూస్ తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపిసి గ్రూపు ప్రవేశాలకు మరియు 6,7,8 తరగతిలో మిగిలిన మైనారిటీ ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవలని ప్రిన్సిపాల్ కె.వెంకటరామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణం లోని గుడిపాడు రోడ్డు, తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల వద్ద 83281 11525, 73311 70864 నంబర్లలో సంప్రదించగలరని ఆయన తెలియజేశారు.

# లోటస్ హిల్స్ కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు

ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):



ఖమ్మం నగర శివారు శ్రీ రామ్ గిరి ప్రాంతంలోని లోటస్ హిల్స్ కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇటీవల నూతన అధ్యక్షునిగా తన్నీరు రాధాకృష్ణ, కార్యదర్శిగా అయినాల శ్రీనివాసరావు , కోశాధికారిగా గుత్తా శివశంకర ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా మద్దినేని నాగేశ్వరరావు, ఎం సాయిల్, సహాయ కార్యదర్శులుగా రావిళ్ళ శివకుమారి, షేక్ జహీర్, గౌరవ అధ్యక్షులుగా అల్ల వెంకయ్య, పత్తిపాక వెంకన్న, సంస్కృతిక కమిటీ అధ్యక్షునిగా బొబ్బ శ్రీనివాసులు, పెంటాల రాజు సాయిల్ ను ఎంపిక చేశారు.

# హస్పిటల్స్ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

స్థానిక వైద్య విధాన పరిషత్ లో పని చేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు డిమాండ్ చేశారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ హస్పిటల్స్ సిబ్బందిని శుక్రవారం కలిశారు.వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత నాలుగు నెలలగా వేతనాలు ఇవ్వటం లేదని అన్నారు. హస్పిటల్స్ లో పని చేస్తున్న శానిటేషన్,సెక్యూరిటీ సిబ్బంది,పేషెంట్స్ కేర్టేకర్ ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. జీతాలు చెల్లించకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నారని అన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేస్తామని ప్రభుత్వం ప్రకటించి నేటికి అమలు చేయటం లేదని అన్నారు.. ప్రత్యేక కార్పోరేషన్ ను ఏర్పాటు చేసి వారికి బడ్జెట్ కేటాయించాలని అన్నారు. కాంట్రాక్ట్ లేబర్ యాక్ట్ 1970 ప్రకారం సకాలంలో వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన తీవ్రతం త్రివ్రతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుండెపొంగు మల్లేష్,నాయకులు చిర్ర నవీన్,కైలాస మాధవి, భీమాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్రం ప్రభుత్వాలు వ్యవసాయం చేసే రైతులకు ఆరోగ్య భద్రత కార్డులు అందించాలి..

### -వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలి..
### -వ్యవసాయం చేసే రైతులకు రాయితీలు ప్రకటించాలి..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లిమార్చి28)భారతదేశానికి రైతే వెన్నుముక్క అని తెలుసు.అలాంటి రైతుకి అన్యాయం జరుగుతుంటే దళారీ వ్యవస్థ రైతును మోసం చేస్తుంటే ప్రభుత్వాలు చూస్తూ నమిన్నకుంటున్నాయి. భారతదేశంలో 70% వ్యవసాయం లేదని ఆధారపడి బతుకుతున్న కుటుంబాలు. వారికే న్యాయం జరగనప్పుడు రాబోవు కాలంలో ఆహార ధాన్యాలకు కొరత ఏర్పడి కరువు దేశంగా మారక ముందే ముందు జాగ్రత్త చర్యలుగా వ్యవసాయం చేసే రైతులకు దానిపై ఆధారపడ్డ కూలీలకు ప్రభుత్వాలు రాయితీలు ప్రకటించి వారని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలన్నా. రైతులకు,రైతు కూలీలకు మేలు జరగాలన్నా.ముందుగా ప్రభుత్వాలు కొన్ని నిర్ణయాలు తీసుకోవాలి.రైతులకు మద్దతు ధర గిట్టుబాటు ధర అని కాకుండా కచ్చితంగా ప్రతి పంటకు ఇంత ధర ఇస్తామని పంటలు వేయకముందే ప్రకటించాలి.అప్పుడు రైతులు ముందుగానే తమకు ఇష్టం వచ్చిన పంటలు వేసుకుంటారు.ప్రభుత్వ ఉద్యోగి కుటుం బానికి క్యాష్ లెస్ విధానంతో హెల్త్ కార్డు ఎలా ఇస్తున్నారో అలాగే రైతు కుటుంబాన్ని కూడా హెల్త్ కార్డులు ఇచ్చే విధంగా ప్రత్యేక జీవో తీసుకువచ్చి చట్టం చేయాలి.ప్రతి రైతు కుటుంబం పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్య అందించాలి. అందుకోసం రైతు పిల్లల కోసం ప్రత్యేకంగా విద్యాలయాలు ఏర్పాటు చేయాలి.55 సంవత్సరాలు దాటిన ప్రతి రైతుకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి.తెరమీద నటించే నటులకు పురస్కారాలు కాదు. అరుగాలం కష్టపడే రైతన్నలకు ప్రతి సంవత్సరం గ్రామస్థాయిలో మండల స్థాయిలో ,జిల్లా స్థాయిలో,రాష్ట్ర స్థాయిలో ఉత్తమ రైతులను ఎంపిక చేసి రైతు రత్న అవార్డులు ఇవ్వాలి.వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలి..

వ్యవసాయం చేసే రైతులకు రాయితీలు ప్రకటించాలి.. రైతులకు,రైతు కూలీలకు పెన్షన్ సదుపాయం కల్పించాలి..55 సంవత్సరాలు దాటిన రైతులకు ప్రభుత్వాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ సదుపాయం కల్పించాలి.. రైతులు పండించే పంటకు గిట్టుబాటు కల్పించాలి..వ్యవసాయ చట్టాలను పకడ్బందీగా చేయాలి.ఐ.సురేందర్ రెడ్డి,సామాజిక కార్యకర్త సింగరేణి గ్రామం.

---

# లంబాడీల సాంస్కృతిక , సాంప్రదాయాలు మెరుగుపరచడమే సిఖో సిఖావో కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం

### -గోర్ జాతి ఐక్యత కోసం తండాలలో గూడాలలో పట్టణాలలో గోర్ ధర్మాన్ని పటిష్ట పరచాలి

**ఖమ్మం-సూర్య మేజర్ న్యూస్**



ఖమ్మం జిల్లా ఎల్ హెచ్ పి ఎస్ కార్యాలయంలో జరిగిన సిఖో సిఖావో కార్యక్రమానికి రవీందర్ నాయక్ సభాధ్యక్షులుగా వ్యవహ రించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జై సింగ్ రాథోడ్ పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో గోర్ ధర్మము – ఉనికి మన పాత్ర, భారత రాజ్యాంగం అమలు తీరు తెన్నులు – గోర్ జాతి సాధించిన ప్రగతి, వ్యక్తులుగా శక్తులుగా జాతి అభివృద్ధికి చేయాల్సిన కృషి అనే అంశాలపై జిల్లా నలుమూలల నుంచి వచ్చేసిన ఉద్యమకారులు మేధావులు శ్రేయోభిలాషులు విస్తృతంగా చర్చించారు . ఈ సందర్భంగా ఎల్ ఎస్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భద్రు నాయక్ ప్రవేశపెట్టగా సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. భారత దేశంలో పూర్వం పురాతన మతంగా వెలసిల్లిన గోర్ జాతిని ఒక మతంగా గుర్తించి రాజ్యాంగంలో చేర్చాలి . భారతదేశంలో 20 కోట్ల మంది జనం మాట్లాడే గోర్ బోలిని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలి . కేంద్ర ప్రభుత్వం , దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలు గోర్ జనాభా ప్రాధిపాదికన నిధులు కేటాయించాలి , విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలో జనాభా వాటా కల్పించాలి . గోర్ జాతి ఐక్యత కోసం తండాలలో గూడాలలో పట్టణాలలో గోర్ ధర్మాన్ని పటిష్ట పరచాలి . పరమత ధర్మాలు ఆచారాలు పాటించేవాళ్లు తిరిగి స్వధర్మంలోకి వచ్చే విధంగా కృషి చేయాలి. సాంస్కృతి సంప్రదాయ పరమైన శిక్షణ తరగతులు నిర్వహించి యువతను చైతన్య చేయాలి . గోర్ చరిత్రకారుల , సామాజిక పరివర్తకుల చరిత్రను కేంద్ర ప్రభుత్వం పాఠ్య పుస్తకాల్లో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలి . సాంస్కృతిక పునర్నిర్మాణానికి , అభివృద్ధికి ప్రతి ఒక్క గోర్ కృషి చేయాలి . ఈ కార్యక్రమంలో లచ్చిరాం నాయక్ , కృష్ణ నాయక్ , ఉపేందర్ నాయక్ , జగదీష్ నాయక్ , రవీంద్ర నాయక్ , బట్టు రాజశేఖర్ , ఉపేంద్ర భాయి , మామిడాల ఝాన్సీ , కృష్ణవేణి , లక్ష్మీ , ఉష , శివనాయక్ , లాలూ నాయక్ , కోటేష్ నాయక్ , నాగరాజు , రామకృష్ణ , వీరన్న నాయక్ , రవి , రాము తదితరులు పాల్గొన్నారు.

---

# పరలోక గవిని ప్రార్థన మందిరంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా

### -యేసు సిలువలో పలికిన ఏడు మాటలు వివరించిన భక్తులు
### -తండ్రి వీరు ఏం చేయుచున్నారు విరుగురు గనుక వీరిని క్షమించుడి
### -క్రీస్తుకు సాక్షి కాలెపొంగు బాబురావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గుడ్ ఫ్రైడే సందర్భంగా పలు చర్చిలలో ప్రార్థన కూడికలు నిర్వహించారు.నాచేపల్లి గ్రామంలో పరలోకపు గవిని ప్రార్థన మందిరంలో స్థానిక సంఘ కాపరి.వి.డేవిడ్ రాజ్ సమక్షంలో దేవుని సన్నిధిలో క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలని భక్తులు వివరించారు.మొదటి మాట తండ్రి వీరు ఏమి చేయుచున్నారు వీరు ఎరుగరు గనుక వీరిని క్షమించుడి... అనే మాట గురించి క్రీస్తుకు సాక్షి భక్తుడు కాలెపొంగు బాబురావు వివరిస్తూ... సిలువలో పెట్టే బాధలని క్రీస్తు భరిస్తూ తండ్రి వీరేం చేస్తున్నారో విరు ఎరుగరు గనుక వీరుని క్షమించుడని చెప్పారు. నీవు నేను మనందరం క్రీస్తు సిలువ యాగము కంటే ప్రభువైన ఏసుక్రీస్తుకు హృదయంలో చోటు ఇవ్వాలని చెప్పారు.క్రీస్తుని ఆత్మతో సత్యముతో ఆరాధించాలని వెల్లడించారు.క్రీస్తు సన్నిధిలో చేరిన ప్రతి ఒక్కరికి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం భక్తులు సిలువలో పలికిన ఏడు మాటలు గురించి వివరించారు.చివరిగా స్థానిక సంఘ కాపరి పాస్టర్ వి. డేవిడ్ రాజ్ ప్రార్థన ఆశీర్వాదంతో కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో సిలువలో పలికిన ఏడు మాటలు గురించి. కే.బాబురావు,వై అనూష,స్వప్న,కాలేపొంగు. బేబీ,వి.డేవిడ్ మణి, గట్టిగుండ్ల ధనలక్ష్మి, ఏడవ మాట స్థానిక సంఘ కాపరి వడ్లమూడి డేవిడ్ రాజ్ వివరించారు.ఈ కార్యక్రమంలో విశ్వాసులు గట్టిగుండ్ల రజిని, నందిని,సునీత,సుకన్య,సంపంగి.రమణ,జ్యోతి,యాతాకుల సువార్త, సంసోను,గట్టిగుల్ల గాలిబు,కాలెపొంగు రాఘవ,భక్తులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు.



---

# సింగరేణిలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించిన క్రైస్తవ సోదరులు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి(కారేపల్లి మార్చి 29) మండలం కేంద్రం పెట్రోల్ బంక్ సమీపంలోని ఆర్ సి ఎమ్ చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. క్రైస్తవులు క్రీస్తు మరణాన్ని స్మరించు కుంటూ 40 రోజులుగా అనేకమంది ఉపవాస దీక్షలు చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు క్రీస్తు మరణాన్ని గుర్తు చేసుకుంటూ చర్చిలో ప్రార్థనలు చేశారు.గుడ్ ఫ్రైడే సందర్భంగా మండల కేంద్రంలో 14 స్థలాలలో సిలువను మోస్తూ ప్రార్థనలు చేశారు.ఈ సందర్భం గా రెవరెండ్ ఫాదర్ ప్రకాష్, ఫాదర్ వినయ్ మాట్లాడుతూ...మానవాళి కోసం ఏసుప్రభు చేసిన కృషి, త్యాగాలను క్రైస్తవ సోదరులకు వివరించారు.క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు క్రైస్తవ మార్గంలో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలను నేర్పిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ సత్య మార్గాన్ని అలవర్చుకోవలన్నారు.తల్లిదండ్రుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.మనిషి చనిపోయేంతవరకు ఏసుప్రభువు బోధనలను స్మరించుకుంటూ సమాజానికి, ప్రజలకు ఎలా ఉపయోగకరంగా ఉండాలో తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్మల స్కూల్ సిస్టర్స్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ ఫ్రైడే సందర్భంగా బల్లేపల్లి విచారణ పరిధిలో ఘనంగా సిల్వ మార్గం నిర్వహించారు





**ఖమ్మం-సూర్య మేజర్ న్యూస్**





ఫాదర్ ఆంటోనీ , ఫాదర్ మనోహర్ ల ఆధ్వర్యంలో కైకొండా యిగూడెం సంఘస్తులు ఏసుప్రభును ఆనాడు కల్వరి కొండకు సిల్వ వేయించుకుంటూ తీసుకెళ్లిన విధంగా మీరు సిల్వ శ్రమలను గుర్తుంచుకుంటూ ఏసుప్రభుని వేషధారణలో రోడ్డు వెంట నడుచుకుంటూ కైకొండాయి గూడెం స్టేజి నుండి సి ఎస్ ఐ చర్చి వద్దనుండి బల్లేపల్లి ఆరోగ్య మాత చర్చి వరకు క్రమ పద్ధతిలో వచ్చినారు . కార్యక్రమంలో పసలపూడి రమేష్ , కొమరవల్లి జోసెఫ్ , జి.చిరంజీవి , జి .బాలేశౌర్య , జి .కృష్ణారావు , లేలేశ్వర్రావు , సురేష్ మరియు విచారణ పరిధిలోనే బల్లపల్లి , పాండురంగాపురం , ఖనాపురం , కైకొండాయిగూడెం సంఘస్తులు పాల్గొన్నారు.

# బి.జే.పి పార్లమెంట్ ఎన్నికల
# కార్యాలయాన్ని ప్రారంభించిన పొంగులేటి






**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

ఖమ్మం మున్సిపాలిటీ,14వ డివిజన్ శ్రీ సత్య సాయి నగర్ లో ఖమ్మం నూతన పార్లమెంటరీ ఎన్నికల కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్సీ తమిళనాడు రాష్ట్రాల సహ్ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి తో కలిసి ఖమ్మం పార్లమెంట్ భారతీయ జనత పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్, దొంగల సత్యనారాయణ, దుద్దుకూరి, వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి,గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డ అరుణ,నున్న రవి, చావా కిరణ్, రీజన్ ఏలూరు నాగేశ్వరరావు, విజయరాజు ,సుదర్శన్ గౌడ్, శ్యామ్ రాథోడ్, నున్న రవి, దార్ల శంకర్, అల్లిక అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న ఇసుక మాఫియా...

## - జోరుగా అక్రమ ఇసుక రవాణా దందా
## -అక్రమ ఇసుకను అడ్డుకట్ట వేయలేరా..?
## -చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు..

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

మండల పరిధిలోని గోరీల పాడు తండా, తుమ్మల తండా, సూర్యాపేట జిల్లా మోతే మండలం రాయకుంట తండా, నేరడ వాయి, తుమ్మ గూడెం, తిరుమలాయపాలెం మండలం కాకరవాయి నుండి ఇసుక అక్రమ దందా కొనసాగుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపాలని అధికార యంత్రాన్ని ఆదేశించినప్పటికీ క్షేత్రస్థాయిలో అది కనిపించని పరిస్థితి ఉంది. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా సాగుతుంది. మండలం నుండి ఇసుక అక్రమ రవాణా సాగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. బహిరంగంగా ఇసుక అక్రమ రవాణా సాగుతున్నప్పటికీ అధికార యంత్రాంగం,మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వేలాది రూపాయలు చేతులు మారుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. స్థానికంగా ట్రాక్టర్ ట్రక్కు ఇసుకను 6 నుంచి 7000 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. పోలీసు కార్యాలయం ముందు నుంచిఅక్రమ రవాణా సాగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు మాత్రం




ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ రెవిన్యూ మైనింగ్ అధికారులు మాత్రం మాకు ఏమీ అంటి ముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయాలని పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేసినా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇసుకాసురులు ఇష్టానుసారంగా రాత్రి పగలు తేడా లేకుండా ఇటుకను తరలిస్తున్నారు. కానీ ఇసుక సూరులదే ఆడింది ఆట పాడిందే పాటగా అడ్డు అదుపు లేకుండా మండలంలో ఇసుక ఇష్టానుసారంగా తరలిస్తున్నారు. ఇప్పటికైనా ముఖ్యంగా మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు దృష్టి సారించి ఇసుకను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటి పోతున్న క్రమంలో ఇసుక తవ్వకాలతో మరింత భూగర్భ జలాలు తగ్గిపోయే అవకాశం ఉంది. కాగా ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్లను నెంబర్ ప్లేట్ లేకుండా రవాణా కొనసాగిస్తున్నారు. పరిసర ప్రాంతంలో ఇసుక నిలువలు ఏర్పాటు చేసి ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# తుంబూరు దయాకర్ రెడ్డిని కలిసిన ఎంపిజే బృందం



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

ఎంపీజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం, తన సభ్యులతో కలిసి మంత్రి పొంగులేటి కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారికి ఎంపీజే పరిచయ పుస్తకమును అందించారు. ఈ నెల 31వ తేదీ ఆదివారం జేఐహెచ్ కార్యాలయంలో జరుగు ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా దయాకర్ రెడ్డి ని ఆహ్వానించారు. వారు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా కోశాధికారి ఎండి హకీమ్, సభ్యులు అశ్రీన్, అహ్మద్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ గురై వ్యక్తి మృతి

## - మృతదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి మండలం కుప్పెన కుంట్ల గ్రామంలో విషాదం నెలకొంది..కుప్పెన కుంట్ల గ్రామంలో వల్లవరపు రవి అనే వ్యక్తి తన ఇంట్లో బాత్రూంలో స్నానం చేసి వస్తున్న సమయంలో భార్య హైమవతి విద్యుత్ షాక్ కు గురి అవ్వటంతో భార్యను కాపాడే సమయంలో భర్త రవి విద్యుత్ షాకుకు గురై ఆపస్మాకరక స్థితిలో పడిపోవటంతో కుటుంబ సభ్యులు హుట హుటిన తిరువూరు హాస్పిటల్ కు తరలింస్తుండగా రవి(43) మృతి చెందాడు..భార్య ప్రాణాలు కాపాడి తాను చనిపోవతో గ్రామంలో విషాదం నెలకొంది. మృత దేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి..వీ.ఎం.బంజర్ పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి తెలుసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలోని మృతుడు రవి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

# మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశంలో పాల్గొన్న తుమ్మల



**ఖమ్మం (సూర్య బ్యూరో):** మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలోని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పార్లమెంట్ ఇంచార్జ్,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తో కల సి పాల్గొన్నారు.ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి నియోజ కవర్గ ఇంఛార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మేడ్చల్ మల్కాజ్ గిరి డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు , డివిజన్ అధ్యక్షులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.